11&12/2013 నవంబర్ & డిసెంబర్ - 2013

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,

ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి

ఎడిటర్ : జానపాటి నారాయణ మూర్తి

విషయసూచిక


| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రాసెస్ ప్రీ వ్యూ | 3-08 |
| 3. ఆధ్యాత్మిక అభయ సందేశం | 9-12 |
| 4. ఫస్ట్ ఆరిజన్ | 13-20 |
| 5. సింబల్స్ ఎక్స్‌ప్లనేషన్ (వివరణ) | 21-24 |
| 6. మనయోగము-పారిభాషిక వివరణ-ఫోర్స్ | 25-28 |
| 7. మాస్టర్ యం.బి.యస్. గారి లేఖలు-యోగ విషయములు | 29-31 |
| 8. మిత్ర వాక్యములు | 32-33 |
| 9. అపోహలు తీర్చిన అనుభవము | 34-39 |
| 10. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 40-44 |
| 11. పరి ప్రశ్న -డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ విశేషములు | 45-50 |
| 13. విశ్వాసమే అర్హత | 51-56 |
| 13. గ్రంధ పరిచయం | 57-59 |
| 14. ప్రత్యేక సాధన దినములు | 60 |


## భృక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ల యోగా స్కూలు,

**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.

ఫోన్: 08649-252367, సెల్: 09849522671



## సభ్యులకు విజ్ఞప్తి

2013వ సం॥నకు సభ్యత్వ రుసుము - రూ.150/-

జీవిత సభ్యత్వ రుసుము - రూ.1500/-

1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

**SBH A/C No:62203042790, J.Narayana Murthy**

**IFSC code No: SBHY0020815**

లో జమచేసి మాకు వారి అడ్రసు తెలియ చేయవలసినది.

ఎడిటర్

జె.నారాయణమూర్తి

అడ్రస్ :

**J. Narayana Murthy**, Cell: 98495 22671,

12-118, Janapadu Road, Piduguralla - 522 413,

Guntur Dist., A.P.

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ రుసుము పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను 9849522671 కు SMS చేయవలసినది. పత్రిక పోస్ట్ చేసిన మీకు వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. E-mail అడ్రసు ఉన్నవారు వారి mail అడ్రసును తెలిపిన వారికి E-mail ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.

# ప్రాసెస్ ప్రీ వ్యూ
# మెరిడియన్ ఎడ్జస్ట్మెంట్

గత సంచిక తరువాయి . . . .

**9. Vacuum workings violent borings air carry out.**

**Violent the runnings workings of air carry out**

**Signs the surface sulphurs sun air carry out.**

**Sun air workings surrounding blaze tropic air carry out**

ఈ నామములో **violent** అనే పదము వాడబడినది. మనము ఈ **violent** గురించి తెలుసుకొనవలసి ఉన్నది.

వయొలెంట్ (వేగవంతమైనది, వడిగలది, దురంతం= అంతము లేని వేగము గలది),

ఒక ఇండివిడ్యువల్ లో ఈ వయొలెంట్ ఎక్కడినుండి వచ్చినది? ఒక ఇండిడ్యువల్‌లో పరబ్రహ్మము బ్రహ్మముగ లేక 'షైన్' గ ఇండివడ్యువల్ కు చక్రవర్తిగ ఆ ఇండివిడ్యువల్ లోని మొదటి ఆవరణ ఏర్పాటు తోటే ఆ ఆవరణలో ఇమిడి ఉన్నట్లుగ మనము చెప్పుకొని ఉన్నాము. దానికి ఇనర్షియా అనేది ఉన్నది అని కూడా చెప్పుకొనినాము. ఇనర్షియా అనగా ఎంత ఫోర్సుతో దానిని తట్టిన అంత ఫోర్సుతో ఆ తట్టిన దానిని ప్రతిఫలింపచేయుట. ఎంత ఫోర్స్‌తొ దానిని తట్టిన అంత ఫోర్స్‌తో అది(ఇండివిడ్యువల్ లోని షైన్) నెట్టు నప్పుడు అది ఎంత ఫోర్స్ నైనను తిరిగి నెట్టగలిగిన అది ఉగ్రమైనదిగా ఉండును. అందువలన దానిని 'వయొలెంట్' అన్నారు. అది ఎంత స్తబ్దతతో (పాసివ్‌గా) ఉంటుందో అంత తీవ్రంగా ఉంటుంది. దానికి పాసివ్‌నెస్ ఒకలక్షణమైతే కనబడకుండా ఉగ్రంగా ఉండటం ఇంకొక లక్షణము.

**Vacuum workings violent borings air carry out.**

వాక్యూమ్ యొక్క క్రియా విధానములు చొచ్చుకొని ప్రవేశించుటకు



అవసరమైన విధముగ వయొలెంట్ యొక్క తొలుచు సామర్ధ్యమును **air** తనతో తనలో ధరించి తీసుకొని పోవుచున్నది. ఈ విధముగ ఒక ఇండివిడ్యువల్ ఏవిధముగ మలచబడవలయునో అందులకు అవసరమైన క్రియావిధానములను, వాటిని ప్రవేశపెట్టు సామర్ధ్యమును **air** కలిగి ఉన్నది.

**Violent the runnings workings of air carry out**

వయొలెంట్ నుండి పరంపరగా వచ్చుచు జరుగవలసిన క్రియా విధానములను **air** తనతో తనలో ధరించి తీసుకొని పోవుచున్నది. మొదటి ఆవరణలోని అనేక బోర్డర్లను తొలగించుటకు అనేక క్రియా విధానములను షైన్ యొక్క వయొలెంట్ లక్షణము ఒకదాని తరువాత ఒకటిగ ప్రవేశ పెట్టుచునే ఉండును. వాటిని ఎప్పటికప్పుడు **air** ధరించి పనిచేయుచునే ఉండును.

**Signs the surface sulphurs sun air carry out.**

**Signs the surface =**సర్ఫేస్ ను 360 డిగ్రీలుగ చేసి దానిని 12 రాశులుగా విభజించిన ప్రతి రాశిని **Sign** అంటారు. ఒక సర్ఫేస్‌ను లేక ఒక తలమును రాశులుగా చేయట, ఆవిధముగ విభజింపబడిన రాశి చక్రమును **Signs the surface** అంటారు.

(గతములో మనము మెరిడియన్ రెండవ నామములో సల్ఫర్ గురించి ఈ క్రింది విధముగ తెలుసుకున్నాము)

సల్ఫర్ అనగా కాస్మిక్ బ్లేజింగ్ అని అర్థము.

**sulphur = sul + phur**

**= sool +fur**

**= self + fur**

సెల్ఫ్ కు పట్టిన పాచి. సెల్ఫ్ చుట్టూ ఉన్న అన్యపదార్ధము. ఆ అన్య పదార్ధముతో సెల్ఫ్ పొందిన అనుసంధానమువలన ఏర్పడిన వెలుగుల కిరణములు. కిరణముల ప్రకాశము. ఆ బ్లేజింగ్ ను సల్ఫర్ అంటారు.

ఇక్కడ ఈ నామములో **sulphurs sun** అని ఇవ్వబడినది. అనగా **sun** అనేది మన సూర్య కుటుంబమునకు ఆత్మ వంటిది. ఈ సూర్యుడు అనే దాని చుట్టూ గల గ్రహ సముదాయము, ఆ గ్రహసముదాయము ఇచ్చు ప్రకాశములు వాటి వలన ఏర్పడు విషయ విధానములు వీటన్నింటిని కలిపి **sun sulphurs** లేక **sulphurs sun** అంటారు.

సూర్యుని చుట్టూ ఉన్న గ్రహకూటమి ఆవరణ ను ఏన్నో తలములుగ విభజింపవచ్చును. అట్టి అన్ని తలములలో 360 డిగ్రీలు చేయు రాశి చక్రములలో ఏర్పడు వివిధ రకముల విషయ విధాన ప్రకాశములను, ఎప్పటికప్పుడు **air** ధరించి పనిచేయు సామర్యమును కలిగి ఉండును.

**Sun air workings surrounding blaze tropic air carry out**

**Sun air workings** = సూర్యుని నుండి వెలువడు సూర్యుని ఆత్మ సంబంధ **air** క్రియావిధానములు

**surrounding blaze tropic** = సూర్యుని చుట్టూ ఉన్న ప్రకాశము వలన ఏర్పడిన వేడిమి

సూర్యుని నుండి వెలువడు సూర్యుని ఆత్మ సంబంధ **air** క్రియావిధానములు, సూర్యుని చుట్టూ ఉన్న ప్రకాశము వలన ఏర్పడిన వేడిమిని ఎప్పటికప్పుడు **air** ధరించి పనిచేయు సామర్థ్యమును కలిగి ఉండును.

మన సిస్టమ్ లొని ఇండివిడ్యువల్ హయ్యర్ నుండి వెలువడు **air** క్రమముగ క్రిందికి (రూప స్థితికి) కండెన్స్ అగునప్పుడు రాశి చక్రము వలన జరుగ వలసిన కార్యక్రమమునకు అవసరమైన శక్తి సామర్థ్యములను సిస్టమ్ లోపలగల వయొలెంట్ నుండి **air** ధరించి తెచ్చుకొనును. వయొలెంట్ పైన ఎన్ని పొరలను అది ధరించినను అన్ని పొరల బాహ్యములనుండి వచ్చు వత్తిడులకు అది ప్రతి స్పందన ఇవ్వగలదు.

అదే విధముగ స్థూలముగ ఒక ఇండివిడ్యువల్ ఒక పనిని సంకల్పించిన ఆ సంకల్పమును నిరంతరము ఉంచుకొనుట వలన ఆ ఆలోచన తనలోని వయొలెంట్ లెవెల్‌ను పదే పదే తట్టుట వలన తన లోని వయొలెంట్ నుండివచ్చు



ప్రతిస్పందనలు సామర్థ్యముగా తన లోనికి తను రిసీవ్ చేసుకొను సొంత ప్రాణ ధారలుగా మాత్రమే వచ్చును కానీ మరి ఏ ఇతర(బాహ్య) హయ్యర్ ల నుండి రావు. ఒక సాధకుడు తన హయ్యర్ ను తట్టుట తెలిక, తట్టిన వెంటనే అది పనిచేయుట నిజము అందువలననే మన యోగము ప్రాక్టికల్ యోగము అయినది.

**10. Highest Sukra shraith signature air carry out**

**Air signature workings air pendent carry out.**

శుక్ర : రేతస్సు, ధాతురాజకము

**Highest Sukra** : ఒక ఇండివిడ్యువల్ లోని అతి ఉన్నత స్థాయి నుండి వెలువడిన ధాతురాజము లేక రేతస్సు (బీజము)

**shraith** =**sha** + **raith**

**sha** = ష = సూర్యబీజము

**raith** = రైత్ = క్షేత్ర జీవి, కృషీవలుడు, వ్యవసాయము చేయువాడు

**signature** = గుర్తుపట్టతగ్గ చిహ్నము, చేవ్రాలు

**shraith signature** = గుర్తు పట్టతగ్గ ఒక రూపమును తీసుకొనుటకు అవసరమైన సూర్యబీజము(ప్రతి జన్మలో సూర్యబీజము మారుతుంది)

**Highest Sukra shraith signature air carry out** = ఒక ఇండివిడ్యువల్ తను భూమి మీద ఒక క్షేత్ర జీవిగా, తనకు అవసరమైన విధముగ కృషి చేయువలయునన్న ఈ విశ్వములోనికి వచ్చు **air** ఒక రూపమును పొందవలయునన్న మొదటగా తన ఉన్నత స్థాయి అయిన హయ్యర్ నుండి ధాతురాజమును తీసుకొని దానికి ముసుగుగా ప్రపంచమున గుర్తు పట్టతగ్గ రూపమును తీసుకొనుటకు అవసరమైన సూర్య బీజమును తీసుకొని **air** ఈ విశ్వమున పనిచేయుటకు సామర్థ్యమును కలిగి వచ్చి ఉన్నది.

**Air signature workings air pendent carry out.**

**Air** గుర్తుపట్టతగ్గ చిహ్నముతో తన క్రియా విధానములను కలిగి విశ్వములో వేలాడుచు వీటిని ధరించి తన గతిలొ అది ప్రయాణించుచున్నది.

అనగా భూమి మీద ఉన్న ఒక క్రియా రూపమునకు ఆధారము విశ్వమునకు మూలము అయిన గుడ్ డోమ్ కాదు అనియు, తన అంతరాంతరమున ఉన్న తన హయ్యస్ట్ నుండి వచ్చిన **air** కు ఒక కవర్ గా ప్రధాన ధాతువు ఒకటి కలదనియు ఆ కవర్ మీద తన సొంత గుడ్‌డోమ్, ఆపైన విశ్వ గుడ్ డోమ్, ఆపైన మాంగీరూట్, ఆ పైన ఒకసూర్యబీజము కవర్‌గా ఏర్పడినదనియు మనకు అర్ధమగుచున్నది. అంతియే కానీ గుడ్ డోమ్ లో గల మాంగీరూట్ అనేది క్షేత్ర జీవికి మూలము కాదని ఈ నామము వలన తెలియుచున్నది. **air** ఈ విశ్వములోనికి రాక ముందే తన హయ్యస్ట్ నుండి ప్రధాన ధాతువును పొంది విశ్వములోనికి వచ్చి సూర్యుని ద్వారా సూర్యబీజమును పొంది విశ్వములో తను అనేక రూపములను పిరియాడికల్ గా ఎత్తగల సామర్ధ్యమును కలిగి ఉన్నదని మనకు తెలియుచున్నది. అనేక రూపములను ఎత్తుటకు మూలము తన సొంత కారణమే గాని మరి ఏ ఇతరముకాదు అని గమనించవలయును. అందువలననే మాస్టరుగారు ప్రతి జీవికి ఒక “అహంకార ఆత్మ” దాని నిర్మాణ క్రమము, “ఆత్మ” దాని నిర్మాణ క్రమము ఉన్నదని ఇంకొక సందర్భములో చెప్పుట జరిగినది..

**11. Improved tendency involved air carry out**

**Independence sulphur workings sideways air carry out**

**tendency** ప్రవృత్తి, ఉద్దేశ్యము, ప్రవీణత

**Improved tendency involved air carry out**

**sulphur workings** = సెల్ఫ్ చుట్టూ ఉన్న అనేక అస్థిత్వములతో అది అనుసంధాన పడుటవలన వచ్చిన ప్రకాశముల వలన ఏర్పడిన క్రియా విధానములు.

ఉన్నతమైన ప్రవృత్తి, మెరుగైన ప్రవీణత ఉద్దేశ్యములను తనతో తనలో ¿£╖ Ǿ≐ <ɓ+º **air** ముందుకు సాగుచున్నది. తనలో ఉన్న స్వతంత్ర



మైనటువంటిది తన చుట్టూ ఉన్న అనేక అస్థిత్వములతో అది అనుసంధాన పడుటవలన వచ్చిన ప్రకాశముల వలన ఏర్పడిన క్రియా విధానములను ప్రక్కలకు నెట్టివేసిన స్థితిని తనలో అట్టే పెట్టుకొని తను ముందుకు సాగుచున్నది.

**12. Highest finish figureless finish the mould guidance**

**The Master’s guarding making the source**

హయ్యస్ట్ అనేది ప్రతి ఇండివిడ్యువల్ కు అంతరాంతరమున ఉన్న తనలోని అత్యుత్తమ స్థానము. ఇది లేక దీని నుండి వచ్చు అనేక కారణములే దీనినుండి వెలువడిన రూపమును తీర్చి దిద్దునది. ఇది ఒక రూపమును ఏర్పరచుటకు ముందుగా ఒక అరూపమును ఏర్పరచి దాని ద్వారా రూపమును తీర్చిదిద్దు కార్యక్రమము చేపట్టును.

ఈ హయ్యస్ట్, దాని ద్వారా ఏర్పడిన అరూప స్థితి తమ తీర్చి దిద్దు కార్యక్రమముల ద్వారా రూపమునకు తెలియునట్లుగ మార్గదర్శకత్వము వహించి తీర్చి దిద్దిన తరువాత **The Master’s guarding making the source.**

మనము పై నామములో చెప్పుకున్నట్లుగ భూమి మీద ఒక రూపము ను ఏర్పాటుచేయుటకు చాల సోర్సులు (ఆధారములు) అవసరము. ఇండివిడ్యువల్ లోని మాస్టర్ స్థాయి అయిన హయ్యర్ రక్షణలో ప్రగతి సాధన కొరకు ఇట్టి ఆధారములను ఏర్పాటు చేయబడ్డవి.

రూపమును తీర్చి దిద్దుటకు ఉన్న సోర్సులు గాక నూతన సోర్సులను కూడా మాస్టరుగారు ఏర్పాటు చేయుట జరిగెను. అ విధముగ ఏర్పాటు చేసిన నూతన సోర్సులను కూడా రక్షణ చేయు బాధ్యత ఇండివిడ్యువల్ లోని హయ్యస్ట్ దే. ఈ నామము ద్వారా మనకు తెలియునది ఏమనగా మన రూపమునకు మన హయ్యస్ట్‌కు మధ్యన రూప రహిత స్థితులు, కొన్ని సోర్సులు (ఆధారములు) ఉన్నవని తెలియుచున్నది. హయ్యస్ట్ నుండి వెలువడే అనేక కారణములు మెరిడియన్స్‌గా పనిచేయుచున్నవి.

మిగతా . . . . . రాబోవు సంచికలో

# అధ్యాత్మిక అభయ సందేశం

జన్మ మధురం. జన్మాతీతం మధురాతి మధురం అంటారు. అది ఎందుకని నిజము? బహుశా నిద్రలో ఉండే సుఖము తాత్కాలికము. జన్మాతీతం శాశ్వత ఆనందం. జన్మ లేనిదే ఆధ్యాత్మిక ఉన్నతి రాదు. జన్మ ఆధ్యాత్మిక ఉన్నతిని ఇచ్చేది కావున అది సుఖ దుఃఖముల మేళవింపైనను జన్మ మధురమే. ఆధ్యాత్మిక ఉన్నతితో జన్మాతీత శాశ్వత ఆనందమును పొంద వీలగును అందువలన జన్మాతీతము పరమానందం. అందువలన మాస్టరుగారు ప్రతి జన్మ ఒక ఎంకరేజ్‌మెంట్ అని అన్నారు.

జ్ఞానం ఈ విశ్వంలోని అస్థిత్వమునకు బహు స్వల్పం. జ్ఞానము అనగా చలనము, చలన కారణము. మనము ఈ విశ్వములోని అచల స్థితిని చూచిన అది చాల ఎక్కువ. చలించే స్థలము కంటే చలించని స్థలము చాలా ఎక్కువ. జ్ఞానమునకు జీవము అనే ముసుగు వేసిన ఆకారమునకే చలించే శక్తి కలదు. నిరాకారము ఆ కారమును చలింప చేస్తుంది. నిరాకారము ఆకారమునకు ఆధారము. ప్రతి సాకారమునకు అండగా నిరాకార ఆవరణ ఎక్కువ కలదు. ఈ నిరాకారము యొక్క చలింపచేసే శక్తి స్థాయి గుణించలేనంత. నిరాకారము సాకారమునకు అండగానుండి చలింపచేయుచున్నది అనే విషయ అవగాహన ప్రతివానికి స్థిరపడిన ఆ నిరాకారముపై దృష్టి పెరుగుతుంది. తనకు కారణమైన నిరాకారము తనకు మూలము అనే విషయం అర్ధం కావాలి. తన నిరాకారము తనకు ఇవ్వగలిగిన ప్రోత్సాహము మరి ఏయితరుల నిరాకారము ఇవ్వలేదు. తనకు ఆసరాగాగల తన నిరాకారమే తన దైవత్వము. ప్రతి మానవుడు ఇతరుల దైవత్వముల మీద ఆధారపడుటకు అలవాటు పడినారు. ఎవరి ద్వారా నయినా కొద్ది అద్భుతము వెలువడిన అతనిని ఆరాధించుట జరుగుచున్నది. అట్టి వారు గతించి కొన్ని వందల వేల సంవత్సరములయినను అదే విధముగ వారిని ఆరాధించుట జరుగుచున్నది. నిజమునకు ఈ వందల వేల సం॥లలో మానవుని ద్వారా విశ్వము, విశ్వము ద్వారా మానవుడు దైవీయముగ ఎంతో ఎదిగి ఉండును.

ఒక వ్యక్తి జన్మ తీసుకొనునప్పుడు ఆ రూపనిర్మాణములో జరుగు



అంతర్ సంబంధ వృత్తులు ఏర్పరచుకొనుటకు రాశి చక్రములో గ్రహముల స్థితిగతులు ఒకొక్కరికి ఒక్కొక్కవిధముగ ఏర్పడును. గ్రహ స్థితుల వలన కొన్ని అద్భుతములు కొందరి ద్వారా జరుగును. వాటిని ఏర్పాటుచేసిన విశ్వ ప్రణాళిక అద్భుతములను వారి ద్వారా విడుదలచేయును. అందువలన ఆ మానవుని అంతర్ శుద్ధి వాటిని ద్విగుణీకృతముచేసి ప్రకటింపచేయును. ఆ విధముగ ప్రకటితమగుట ఆ జాతకుని అదృష్టము. అంతియేకాని ఒక వ్యక్తి అద్భుతములను ప్రకటించినంత మాత్రమున ఆ వ్యక్తిని ఆరాధించిన దానివలన మనకు ఆధ్యాత్మిక ఉన్నతి జరుగదు. ఆ వ్యక్తిని ఆధారముచేసుకొని మనము చేయు వ్యవసాయమే మన ఉన్నతికి కారణము, అంతియే కాని అతను కాదు.

నిజమయిన ఆధ్యాత్మికతను నేర్పే మన వేదాంతములను, ఉపనిషత్తులను వదలి రూపారాధనకు ప్రాధాన్యత నిచ్చుట ప్రస్తుతకాలమున పెరిగి పోయినది. అదృష్టముగ రూపముల ద్వారా ఆధ్యాత్మికత బహిర్గతమైన సందర్భములు ప్రతి ఒక్కరి లక్ష్యసిద్ధికి ప్రేరకములు కావలయును కానీ వారే ప్రమేయములు అని వారిని ఆరాధించుట మూర్ఖత్వము అగును.

పౌరుషాన్ని, నిజమైన ధైర్యాన్ని ఘనీభవింపచేయగల ఆధ్యాత్మిక సాధనను ప్రతి సాధకుడు అవలంభింపవలయును.

భయంతోటి, కోరికలతోటి చేసే ఆధ్యాత్మిక సాధనలు అంతవరకే పరిమితం. అవి అభయత్వాన్ని ఆధ్యాత్మిక స్వయం సంపదను పెంపొందింప లేవు. ఆధ్యాత్మిక ప్రపంచంలో భయమే పతనానికి మూలహేతువు. ఈ భయమే దుఃఖాన్ని, దుర్మార్గాన్ని పెంచుతున్నది. ఈ భయానికి మూల కారణం మన స్వరూపాన్ని గురించి ఉన్న అజ్ఞానం.

మీ సత్య రూపాన్ని తెలుసుకోండి. ప్రతి వ్యక్తికి అతని స్వ స్వరూపాన్ని గురించి బోధించండి. ఈ నిద్రావస్థలో ఉన్న నిజ జీవిని మేల్కొనచేయండి. ఆత్మ చైతన్యముతో కార్యరూపుడైనప్పుడు అతనికి శక్తి వస్తుంది. శుభం కలుగుతుంది. పవిత్రత వస్తుంది. పరిజ్ఞానం పెరుగుతుంది. మానవ శక్తిని అపారంగా పెంపొందించేది, నిన్నుపవిత్రుని చేసేది ఆధ్యాత్మిక చింతన ఒక్కటే.

మనిషిలొ ఆధ్యాత్మికత పెరిగినకొద్దీ నిర్భీతుడవుతాడు. అతనిలో కరుణ పెరుగుతుంది. తను ఉన్నతుడు కావాలంటే ఈ విశ్వం ఉన్నత దశకు ఎదగాలి. ఈ విశ్వం ఉన్నత దశకు ఎదగాలంటే తన చుట్టూ ఉన్న సమిష్టి యొక్క ఉన్నతి అవసరము. ఇతరుల ఉన్నతిలో నీ ఉన్నతి దాగి ఉన్నది. తను పొందిన ఆధ్యాత్మికత ఇతరులకు పంచినచో తనలో కలుగు అనుభూతులను తెలుసుకున్న ప్రతి సాధకుడు తన ఉన్నతితోపాటు సమాజ ఉన్నతిని కోరును.

సాధనా సమయమున ప్రతి సాధకుడు ప్రాణ శక్తిని తన హయ్యర్ లెవెల్స్ నుండి రిసీవ్ చేసుకొనును. తనకు అవసరమైన దానిని గ్రహించి మిగిలిన దానిని విశ్వములోనికి విడుదల చేయును. ఈ ప్రాసెస్ లో తను పరిశుద్ధుడు అగును. తననుండి బయటకు విడుదల అయిన ప్రాణశక్తి విశ్వచైతన్యమును శీఘ్రపరచుట, త్వరితపరచుట ద్వారా పరిణామక్రమము వేగవంతమగును.

ప్రతి సాధకుడు సాధనచేసి తన నుండి ప్రాణశక్తిని విశ్వమునకు డిస్ట్రిబ్యూట్ చేయుటకు భయపడవలసిన పనిలేదు. మన ద్వారా ఎంత ప్రాణశక్తి, ఎంత సామర్ధ్యముతో విడుదల అయిన తట్టుకొనగలమో దానికి తెలుసు. అది మనకంటే జ్ఞానవంతమయినది. అందునిమిత్తం మనం భయపడవలసిన పనిలేదు. ఇదియే మనము చేయగల లోక కల్యాణము.

ధైర్యము, సాహసము లేనివారినుండి ఆధ్యాత్మికత ప్రవహించలేదు. అదే విధముగ అహంకారి నుండి కూడా ఆధ్యాత్మికత వెలువడదు.

మన యోగము "ప్రతి సాధకుడు తన ఇండివిడ్యువల్ హయ్యర్ ద్వారా సరాసరి పరబ్రహ్మమునకు లింక్ అయి ఉండును" అని చెప్పుచున్నది. అందువలన పరబ్రహ్మమే ప్రతి సాధకుని వెనుక ఉండి నడిపించుచున్నాడు అని అర్థమయిన ఏ విషయమున కైనను అధైర్యపడవలసిన అవసరము లేదు, అర్థమూ లేదు. అవసరమైన సామర్ధ్యమును ప్రసాదించి నన్ను ఉద్ధరించుచూ లోక కల్యాణము కొరకు నన్ను ఉపయోగించు కొనవలసినది అని ధైర్యముగ సంకల్పించుకొన వచ్చును. ఇట్టి సంకల్పము వలన మనలోని మాంగీ మూలము



క్రమముగ విచ్ఛిన్నమై ఏకాకిగ మిగులును. ఆ ఏకాకిగా నున్న దానిని దాని మూలమును పరబ్రహ్మ ఆజ్ఞానుసారము పవిత్రమొనరించును. ఈ విషయములను మెరిడియన్ నామముల వివరణలో చెప్పుట జరిగినది. నీవు ఏకాకి వయిన తరువాత జగత్పరిణామముతో పనిలేదు. ఈ దశలో నీవు జగత్తుకు జగత్తు నీకు ఉపయోగ పడవు. నిన్ను నీవు ప్రక్షాళన చేసుకొనుటయే చివరి ఘట్టము.

ప్రతి ఇండివిడ్యువల్ తన ఎదుగుదల నిమిత్తం సంఘజీవిగ ఉండవలసినదే. సంఘ ఉన్నతే ఇండివిడ్యువల్ ఉన్నతి, ఇది కాదనవలసిన పనిలేదు. అంత మాత్రమున పరాధీనతతొ పనిలేదు. పారమార్థిక విషయములలో పరాధీనత అసలు ఉపయోగము లేదు. పరాధీనము అనిన ఆధ్యాత్మికముగ ఎదిగిన వాని సహాయము అర్థించవలసి వచ్చును. మనము సహాయము అర్థించిన వ్యక్తి ఎంత గొప్పవాడయినను పరబ్రహ్మము కంటే తక్కువే. పరబ్రహ్మమును మించిన ఆథెంటిక్ అథారిటీ ఎవరునూ కారు. మన యోగము ద్వారా మనలోని బ్రహ్మము మనకు ఒలిడియర్ గా మనలో నుండే పనిచేయును. మనకు అవసరమైన పుష్ ను మనలోనుండే ఇచ్చును.

ప్రతి వాడు తన అంతర్ జ్ఞానమును తట్టిన అది అందుబాటులోనికి వచ్చును. పిలవండి పలుకుతుంది. మనకుగల అంతర్ జ్ఞానావరణలు స్థూలము కంటే కొన్ని కోట్ల రెట్లు సామర్ధ్యవంతమైనవి. దానిని ఉపయోగించుకొను మార్గము మనలోనే ఉన్నది. బాహ్యమున వెతుకుట మానండి. బాహ్యము భయాందోళనల సమ్మిళిత ఆవరణ. ఆధ్యాత్మికత ధైర్యాభయ, అబేధ స్వయం సమృద్ధం. ఈ విషయములు సాధన ద్వారా అనుభవమునకు వచ్చును. ఒక సారి ఆ విషయములు అనుభవమునకు వచ్చిన వారికి ఇతరుల సహాయము అవసరము లేదు.

క్రమముగ జగత్తు నిన్ను ఏకాకిని చేయును. అప్పుడు నిన్ను నీలోని బ్రహ్మము ఉద్ధరించును. నీవు ఏ స్థాయిలో నయినను భయపడవలసిన పని లేదు. మొదటి నుండి కడ వరకు నీకు నీవే మార్గము.

# FIRST ORIGIN
## under Master's view

గతసంచిక తరువాయి . . . . . . . .

**(from Master C.V.V. 's explanation)**

**3-5-1914**

**Space; Empty; Place :**

**And that occupied Brahmam. So there is empty between space and empty.**

**Space Empty** : ఆకాశము, కాలము, అంతరము, శూన్యము, ప్రవహించు, సంభవించి ఉన్నది

**place** : ఆకాశము స్థలము, స్థానము, అంతస్థు, స్థితి, సంభవించునది.

స్పేస్ అనే విషయమును గత సంచికలలో వివరించుట జరిగినది. స్పేస్ మరియు కాలములకు విడదీయరాని సంబంధము ఉన్నదని తెలుసుకున్నాము. దేనిచేతనూ ఇంకనూ ఆక్రమింపబడని దానిని స్పేస్ అంటారు. ఇది అస్థిత్వ రహితమయినది. స్పేస్ అనేది దేనిచేతనయినను ఆక్రమింపబడిన అది ప్లేస్ అగును. ఈ స్పేస్ లో ఉన్న కొంత భాగమును ఆక్రమణ చేసి తన అధీనములో నుంచుకొని దానికి హద్దులను ఏర్పరచి లిమిట్ (పరిమితము) చేసిన అది "ప్లేస్" అగును. స్పేస్ అనేది అనంతము. ప్లేస్ అనేది అంతములు కలది. స్పేస్‌లో ఏమీ లేదు. అనగా ఎమ్టీ ఉన్నది. అదే విధముగ కొన్ని లిమిట్స్‌తో ప్లేస్ ఏర్పడినప్పుడు ఆ ప్లేస్ లో ఉన్నది "ఎమ్టీ" నే. ఆ ప్లేస్ కు బయట ఉన్నది కూడా "ఎమ్టీ" నే. ఏదయితే హద్దులను ఏర్పరచినదో అదియే ఆ ప్లేస్ కు బ్రహ్మము. ఆ బ్రహ్మమే సంభవమునకు సిద్ధముగ నున్నది. దీనినే అస్థిత్వము అంటారు. అనగా ఆ ప్లేస్ పరిమితమైన 'ఎమ్టీ' తో ఉన్నది. ఈ పరిమిత ఎమ్టీ బ్రహ్మము అధీనములో ఉన్నది. ఇది పరిమితమిత జ్ఞానముతో తన అస్థిత్వమును మొదలు పెట్టినది. ఈ జ్ఞానము తనంతట తానే క్రమముగ ఎదుగును. ఈ బ్రహ్మము సత్యము, నిత్యము, అమృతము, పూర్ణము అగుటయే లక్ష్యము. ఈ లక్ష్య సాధన నిమిత్తమే ప్లేస్ లో జీవము ఏర్పడినది. ఈ "ప్లేస్" మున్ముందుగ "స్పేస్" లో ఏర్పడినది. అంతియే గాని ఈ జీవము "స్పేస్" లో లేదు. అందువలన



ఎమ్టీ తో నిండిన స్పేస్ మాత్రమే అసలయిన "స్పేస్". ఆ అసలయిన "స్పేస్" నే "ఎబ్సల్యూట్ స్పేస్" అంటారు. అది మనము చూచుచున్న ఆకాశమునకు అంతరముగా సూక్షాతిసూక్ష్మముగ నున్నది. అనగా ఎబ్సల్యూట్ స్పేస్ మీద చలనముతో కూడిన ఈథర్ గాని, పంచభూతములు కానీ ఉన్నవి. భూమి ఆధారముగ జీవము ఉన్నట్లుగ ఎబ్సల్యూట్ స్పేస్ మీద అనేక ప్లేస్‌లు ఉన్నవి. అందువలన అసలయిన భూమి (ఆధారము) ఎబ్సల్యూట్ స్పేస్ మాత్రమే కానీ మనము చూచుచున్న భూమి కాదు. మనకు ముందుగా ఉన్నది ఎబ్సల్యూట్ స్పేస్ లో ఎబ్సల్యూట్ ప్లేస్, ఈ ఎబ్సల్యూట్ ప్లేస్‌లో గల ఎమ్టీని ఆధారము చేసుకుని ఉన్న జ్ఞానము(చలనము) గల బ్రహ్మము మరియు తాను ధరించి ఉన్న భావ సంభవ సామర్ధ్యము. ఈ సంభవ సామర్ధ్యము క్రమముగ వృద్ధి పొందవలసి ఉన్నది.

**1-6-1914**

**Space and empty stand without any activity.**

**Empty prolong and touched and caused a limit.**

**By this empty was created filled with empty and an empty space is formed at the end of the place.**

**Empty give its vibration i.e. Empty activity began.**

**If an activity pass or suspend in an empty, a vibration is caused throughout the empty space. It surveys the whole outer circle in a circle.**

**Empty Absolute**

**Evolved Absolute**

**Involved Absolute**

స్పేస్ మరియు ఎమ్టీ అనేవి ఎలాంటి యాక్టివిటీ లేకుండా ఎప్పటినుండో అలా ఉన్నవి. స్పేస్ అంటే ఏదేని ఉండుటకు అవకాశము కలది. సాధారణముగ మనము చూచు "స్పేస్" అనే ఆవరణ లేక ఆకాశము అనే ఆవరణ పంచభూతములకు సంబంధించిన ఆకాశము అనే మూల

పదార్థముతో నింపబడినట్లుగా మనము గమనించాలి. ఇక్కడ మాస్టరుగారు చెప్పుచున్న "స్పేస్ అండ్ ఎమ్టీ" అనగా స్పేస్ అనేది ఏమయినను, ఎంతయినను తనలో నింపుటకు అవకాశమును ఇవ్వగల పరిస్థితిని కలిగినటువంటిది అని "స్పేస్ అండ్ టైమ్" అనే విషయమును ప్రస్తావించనప్పుడు వివరించుట జరిగినది.

(ఇది అర్థము చేసుకొనుటకు ఒక మానవుని మనస్సును విశ్లేషించ వచ్చును. మనిషి ఒక భావమును తన భావనా శక్తితో ఆలోచించ మొదలిడిన మొదటి భావము ఒక ఖాళీని ఏర్పరచి దానిని నింపును. దానికి సమర్ధనీయముగా, లేక ప్రతికూలముగ అనేక శాఖలుగ ఉప భావములు ఉత్పత్తి యగును. అందు ప్రతి ఉప భావము తనదైన ఖాళీ స్థలములను ఏర్పరచి వాటిని భావములతో నింపి వాటిని విశ్లేషించి మొదటి భావమునకు పుష్టి నిచ్చి అవి అంతమగును. అదే విధముగ పై విషయము.)

అలాంటి స్పేస్ లో "ఎమ్టీ" (ఖాళీ) అనే ద్రవ్యరాశి ఉన్నదని మాస్టరుగారు చెప్పుచున్నారు. ఈ ఏమీలేదు అనే స్థితి ఎప్పటినుండో ఉన్నది. ఎమ్టీ అనేది ప్రొలాంగ్ అయినది. ఈ ఏమీ లేదు అనే స్థితి అదే విధముగ కొనసాగినది.

అనగా మాస్టరుగారు మనకు రెండు విషయములను గురించి చెప్పుచున్నారు. అవి మనము ఇప్పటికి చెప్పుకున్న పరబ్రహ్మము అనే కూల్డ్ స్థితి ఎలాంటి కోరికా లేకుండా 'తృప్తి' స్థితిలో ఉన్నటువంటిది ఉన్నది. దానితో పాటు "స్పేస్ అండ్ ఎమ్టీ" అనేది కూడా ఎప్పటినుండో అనగా అనాదిగా ఆవిధంగా ఉంటూ ఉన్నది.

దీనినిబట్టి అనాదిగా ఉంటున్నవి ఒకటి కాదు రెండు అని మాస్టరుగారు చెప్పిరి. అనగా అద్వైతము అనే సిద్ధాంతమును మాస్టరుగారు సమర్ధించటము లేదు అని తెలియుచున్నది. ఇక్కడ ఆదిశంకరులు జీవము అనాదిగా అనిర్వచనీయముగా ఉన్నదని చెప్పుచున్నది ఒక్కటే అదే పరబ్రహ్మము అనిచెప్పిరి. అనగా జీవమునకు మూలము అయిన పరబ్రహ్మము మాత్రమే ఉన్నది అది ఒక్కటే అని శంకరభగవద్పాదుల అవగాహన. కానీ మాస్టరుగారు అనాదిగా ఉన్నది కూల్డ్ మరియు స్పేస్ అండ్ ఎమ్టీ అనిరి. శంకర భగవద్పాదులు



చెప్పినట్లు జీవము అనేది అనాది కాదు. ఇది పరబ్రహ్మ ప్రమేయముతో ఏర్పడిన ఒక ఇంటర్మీడియేట్ ప్రొడక్ట్ మాత్రమే. అనగా గమ్యసాధనలోని గతి యందు ఏర్పడిన మధ్య స్థితి మాత్రమే. ఈ మధ్యస్థితి లోనే, ఈ జీవ స్థితిలోనే చాల కాలము ఉండుట వలన, అది అనాది అయినట్లుగ అనిపించును. ఆ విధముగ శంకరుల మాట విచక్షణతో నిజము అన్నట్లుగ అనిపించును.

పరబ్రహ్మము తరువాత బహుత్వము ఎట్లు వచ్చినది, ఆ తరువాత జీవము ఎట్లేర్పడినది అనే విషయములను మాస్టరుగారు వివరించుట వలన శంకరుల దృష్టి కన్న మాస్టరుగారి పరిశీలనాత్మక దృష్టి సూక్ష్మాతి సూక్ష్మము అనియు, అది వారు స్వయముగ గమనించి చెప్పుచున్నదిగా మనకు అర్ధమగుచున్నది. అది వారు విచక్షణతో చెప్పినదిగా గాక వీక్షణతతో చెప్పినదిగా అర్ధమగుచున్నది. మాస్టరుగారు ఏమి చెప్పారో మనము సూక్ష్మ పరిశీలన చేయవలసి ఉన్నది.

పరబ్రహ్మము తనలాంటి అస్థిత్వములను సృష్టి చేయదలచినప్పుడు ఎబ్సల్యూట్ స్పేస్ లో ఎమ్టీని ముందుగా సృష్టి చేసినట్లుగ చెప్పబడినది. ఈ సృష్టి చేయబడ్డది ఆ ఇండివిడ్యువల్ స్పేస్‌లో ఎమ్టీగానే నింపబడినది. అప్పుడు అది ఎమ్టీ స్పేస్ అయినది. ఈ ప్లేస్‌లో తన తనముతో తన ప్రమేయమును ఈ క్రింది విధముగ ఆవిష్కరించును.

పరబ్రహ్మ సంకల్పము ప్రొలాంగ్ అవుతూ స్పృహతో స్పేస్ లోని ఎమ్టీని స్పృశించినది. అప్పుడు ఆ సంకల్పమునకు "ఎమ్టీ" ఆధారమై అది ఒక లిమిట్ అయినది.

**Empty give its vibration i.e. Empty activity began.**

పరబ్రహ్మము యొక్క సంకల్పమును ధరించిన "ఎంప్టీ" తన ప్రకంపనలను ఒకదాని తరువాత ఒకటిగా తన ఆవరణలో ప్రవేశపెట్టుట వలన ఆ హద్దులలో ఉన్న ఎమ్టీ తన చురుకుదనమును క్రమముగ ఇచ్చుట మొదలయినది. దానివలన "ఎమ్టీ యాక్టివిటీ" (లేక) "ఖాళీ ని ఆవహించిన చురుకుదనము" మొదలయినది. అనగా ఈ ఖాళీ స్థలము చురుకుగా పనిచేయుట మొదలు పెట్టుట జరిగినది.

**If an activity pass or suspend in an empty, a vibration is caused throughout the empty space. It surveys the whole outer circle in a circle.**

ఒక "యాక్టివిటీ" బయలుదేరి ప్రయాణించి అంచును తాకి ఆగి మరల బయలు దేరిన అది తను బయలు దేరిన వైపునకు మరలును. ఇట్లు బయలుదేరుట-ఆగుట వలన అది వైబ్రేషను (ప్రకంపనము)గా అగును.

పైన చెప్పిన ఖాళీ స్థలము పనిచేయు విధానము ఈ విధముగ జరిగినది. యాక్టివిటీ తన సంకల్పము ప్రకారము తన గతిలో సాగుట, ఆగుట జరుగుట వలన అది వైబ్రేషన్ అయినది. ఆ వైబ్రేషన్ ఎమ్టీ స్పేస్ మొత్తము వ్యాపించినది. అది బాహ్యపు అంచు లోపలి అంచు వరకు సర్వే (అవలోకనము (లేక) విచారణ) చేసినది. అది ఈ క్రింది విధముగ ఉన్నది. ఈ విధమైన ప్రకంపనలు బాహ్యపు అంచును ఆనుకొని ఉన్న లోపలి అంచువరకు క్రమానుగతిగ లోపలగల అన్ని అంచులను ఆద్యంతముగ విచారించు చుండును.

ఇక్కడ గమనించ వలసిన విషయము ఒకటి ఉన్నది. బాహ్యపు అంచు లోపలి అంచు వరకు అని అనుటను వివరించవలసి ఉన్నది. ఒక ఇండివిడ్యువల్ కు బాహ్యపు అంచు అనగా **"SHYNE"–Not** అగును. అది తను పొందిన మొదటి అంచు. ప్రతి ఒక్క స్పందనకు ఒక ఆవరణ అంచు ఏర్పడును. ఇట్లు ఏర్పడిన అంచులు అనేకము. అంచు అంచుకు మధ్యన ఉన్న "ఎమ్టీ" అనే పదార్థము ఆ అంచు ఏర్పడుటకు అది పొందిన "హింట్" లను కలిగి ఉంటుంది. దాని లోపలి అంచులు అనగా దాని ఆవరణలోని ప్రతి అంచు తనదైన **Inertia** ను కలిగి ఉంటుంది. ఈ విధముగ గల హింట్ లు ఆ ఆవరణ మౌల్డింగ్ కు తగినవిగా ఉండును. (ఒక పండు ఉపరితలము తోలును గమనించిన అనేక పొరలు కనపడును. పొరలు చూచుటకు ఆనుకొని ఉన్నను ఎంతో కొంత ఖాళీస్థలము వాటి మధ్య ఉంటుంది. అందువలననే పొరలుగా విడదీయవచ్చు.)



**Empty Absolute**
**Evolved Absolute**
**Involved Absolute**




**one individual in Brahma puri**

ఒక ఇండివిడ్యువల్ స్పేస్‌లో ఉన్నటువంటిది ఎమ్టీ ఎబ్సల్యూట్. ఆ స్పేస్‌లోని ఎమ్టీ ఎబ్సల్యూట్ పరిణామమును చెందుచున్న ఎబ్సల్యూట్ అయినది. ఆ పరిణామ క్రమములో అది, (ఆ ఎమ్టీ ఎబ్సల్యూట్) **Involve** అయినది. అనగా పరిణామక్రమములో పాల్గొనినది.

ఈ మూడు ప్రక్రియలు కలిపి ఒకటి అయి ఇండివిడ్యువల్‌ను ఈ సృష్టి క్రమములోనికి దింపినది. అందువలననే ఈ సృష్టి జరుగుచున్నది.

ఇక్కడ ఇండివిడ్యువల్ లోని పరబ్రహ్మము (కూల్డ్) తనకుగల ప్రశాంత స్థితికి కుదింపగల, (లేక) కదలింపగల (లేక) యాజిటేషన్ చేయగల ముసుగును తగిలించుకొనుట వలన అది బ్రహ్మం అయినది. ఎక్కడయితే యాక్టివిటీ (చురుకుదనము) కలదో అది బ్రహ్మం. ఎలాంటి యాజిటేషన్ లేకుండా ఉన్న స్థితిని పరబ్రహ్మం అంటారు. ఇండివిడ్యువల్ లో ఉన్న యాక్టివిటీ సామర్థ్యము గంభీరముగ (అంతర్గతముగ లేక అవ్యక్తముగ)ను, లేక బహిర్గతముగను (వ్యక్తముగ)ను ఉండును, లేక రెండు విధములుగను ఉండును. ఇట్టి దానినే బ్రహ్మం అంటారు. బ్రహ్మ సూత్రములలో చెప్పబడ్డ అపర బ్రహ్మ అన్న **shain** లోని పరబ్రహ్మము అని మనము అర్థము చేసుకొన వచ్చును. బ్రహ్మమునకును పరబ్రహ్మమునకును మధ్య ఉన్న ఆవరణను ఎమ్టీ గ మనము గమనించాలి. బ్రహ్మములోని యాజిటేషన్ అనేది బ్రహ్మములోని **shain** నుండి హింట్ లెవెల్స్ ద్వారా ఇన్వాల్వ్‌డ్ ఎబ్సల్యూట్ కు సందేశములు పంపును, ఆ సందేశముల ప్రకారము అది పరిణామమును పొందును.

ఇక్కడ శ్రీకృష్ణుడు గీతలో చెప్పిన క్షేత్రము - క్షేత్రజ్ఞుడు అనే విషయమును సమన్వయ పరచుకొనవలసి ఉన్నది.

క్షేత్రము అనగా ఆవరణ, శరీరము, పంటభూమి. ఫలించుటకు భూమి ఆధారభూతమై ఎంత సహాయవంతముగ నెట్లుండునో అట్లే జీవుని హృదయాంతరమందలి జ్ఞానబీజము అభివృద్ధినొంది కాలంతరమున ఈ శరీరము ఆధార భూతమగును. అనేక సాధనానుష్టానములను ఈ శరీరముతోనే చేయవలసి వచ్చును. ఇది ఆ జ్ఞాన బీజమునకు క్షేత్రము పగిది వర్తించుచున్నది. ఇక్కడ మనము శరీరము అనిన స్థూలము నుండి మహాపరనిర్వాణ ఆవరణ వరకు క్షేత్రమే కాని మనకు కనబడు దహించబడు దేహము వరకు మాత్రము అని అనుకొనరాదు. మహా పరనిర్వాణ నుండి స్థూల ఆవరణ వరకు గల ఆవరణ లన్నియు ఆ ఇండివిద్యువల్ కు ఉన్న 49 దేహ దేశముల మొత్తము ఆవరణనే క్షేత్రము అని అనవచ్చును. ఈ అన్ని దేహ, దేశములను దరించి భరించుచున్నవాడే దేహి లేక క్షేత్రజ్ఞుడు. ఇవి అన్నియు దేహికి తొడుగులు మాత్రమే. ఇవి అన్నియు అతనికి పంటభూములే. మనము ఒక బనియను వేసుకొని, దానిపై ఒక చొక్కా తొడుగుకొని, ఆపై ఒక ఖరీదయిన కోటు వేసుకున్నాము అనుకొనుము. మనము వేసుకున్న బనియనుకు చొక్కాకు మధ్యన వీటిని వేసుకున్న ధారి లేడు. అదే విధముగ చొక్కాకు, కోటుకు మధ్యన ధారి ఉండడు. కానీ మనము చెప్పుకున్న 49 శరీరములను ధరించిన ధారి ప్రతి శరీరమును తను గానే ఫీల్ అగును. ప్రతి దేశము నందును తను దేహిగనే ఫీలగును, ప్రవర్తించును, ఎరుంగును. ఇక్కడ 49 దేహములలో ప్రతి దేహికి జాగ్రత్స్వప్న సుషుప్తులుండును. ఎవనికయితే జాగ్రతావస్థ మాత్రమే ఉండునో వాడే క్షేత్రజ్ఞుడు. అనగా మనము చెప్పుకున్న 'షైన్' అనే ఇండివిద్యువల్ యొక్క చక్రవర్తి మాత్రమే క్షేత్రజ్ఞుడు. పరబ్రహ్మమునకు కూల్ స్టేట్ మాత్రమే కలదు. అతడు అప్రమేయుడు. అందువలన అతనిని(పరబ్రహ్మను)క్షేత్రజ్ఞుడు అని అనలేము. క్షేత్రజ్ఞుడు బ్రహ్మమే. మనము బ్రహ్మమునకును, పరబ్రహ్మమునకును గల తేడాను గమనించవలసియున్నది. అందువలన బ్రహ్మము పరబ్రహ్మము ఒక్కడే అని అనకూడదు.

ఈ విధముగ మొదలయిన "ఎమ్టీ యాక్టివిటీ" ఎబ్సల్యూట్ ఎమ్టీ షైన్ నాట్ అనే బాహ్యాఅంచు లోపల తనలోని భావజాలముల ద్వారా అనేక



బోర్డర్లను ఏర్పాటు చేసుకొనును. అవి అన్నియు తన ఆవరణలోని ఎమ్టీని ఉత్తేజ పరచి ఆ ఎమ్టీకి పూర్ణ చలన సామార్ధ్యమును ఏర్పాటు చేసుకొనును. ఈ కార్యక్రమములో తనలో ఎలాంటి అంతర్ అంచులు లేకుండా ఉండేంత వరకు తన సర్వేను చేయుచూ అవిశ్రాంతముగ పనిచేయును. ఎబ్సల్యూట్ ప్లేస్ లో అలాంటి అంచుల మధ్య గల ఎమ్టీ లేనందువలన అది ఎలాంటి తన జీవ ఆవరణను నడిపించలేదు. అది తనంతట తనే తను ఉన్న స్థాయిలోనే పనిచేయు స్థితి ఏర్పడును.

కాలాంతరమున తన సంభవ సామర్ధ్యముతో ఆత్మ బుద్ధి మానస, అహంకారము, పంచభూతములు, ఇంద్రియములు, ఇంద్రియ విషయములు, కోరిక, ద్వేషము, సుఖ దుఃఖములు, తెలివి(వృత్తి జ్ఞానము), ధైర్యము మొదలగునవి తను ఏర్పాటు చేసుకున్నది. అంతియేకానీ ఇవి క్షేత్రము క్రిందికి రావు.

దీనినిబట్టి సాక్షాత్ బ్రహ్మ ఎవరైతే తనను తాను మలచుకొనుచన్నాడో వాడు తన మౌల్డింగ్ కొరకు ఒక దేహమును ధరించినాడనియు, అతడు దేహాంతర్గతుడే కానీ ఎక్కడో బాహ్యమునలేడని ఎరుంగవలయును.

క్షేత్రమనిన దేహము, దేశము అనుట జరిగినది, అనగా సమస్త దృశ్యము దేశమే. స్థూల సూక్ష్మ పంచమహాభూతములు, మనస్సు, బుద్ధి, అతి సూక్ష్మమగు అవ్యక్తముకూడా క్షేత్రము క్రిందకే వచ్చును.

ఈ సత్యమును తెలిసికొనినచోఅనగా తన అన్ని కదలికలు తనలోని బ్రహ్మము వలననే జరుగుచున్నవని తెలిసిన నాడు తను చేయవలసి వచ్చిన ప్రతి పని అతని చేత, అతని ఆజ్ఞతో చేయబడుచున్నవని తెలుసుకొనును. అప్పుడు తనలోని బ్రహ్మకు గల సామర్ధ్యము తనదేనని ఎరింగినచో ఆ జీవునకు అపరిమిత ధైర్యము, ఆనందము కలుగ గలదు. ప్రపంచమున మరి ఏయితర విద్యచేగాని, జ్ఞానముచేగాని ఇట్టి మహాధైర్యము జీవునకు కలుగదు.

మాస్టరుగారు చాల విపులముగ, ఖచ్చితముగ, స్పష్టముగ ఈ విషయములను వివరించుట జరిగినది. ఇదే విధముగ ఒక ఇండివిద్యువల్ తను ఏవిధమయిన మార్పులను పొందుచూ తనను తను ఉద్ధరించుకొనునో ముందు ముందు వివరించబడును.

మిగతా . . . . . రాబోవు సంచికలో

# Symbols - Explanation

## ట్రయాంగిల్

. . . . గతసంచిక తరువాయి

Z అనే కుండలినికి విశ్వగతిని ఏర్పాటు చేసినది ఏమిటంటే దానికి అత్యంత సమీపములోని దాని సూక్ష్మ(యాస్ట్రల్) రూప ఆవరణ. ఇది ఈథరిక్ సహాయముతో ఏర్పరచబడినది. ఈ సూక్ష్మ రూపము యొక్క కేంద్ర స్థితి నుండి దాని అంతరముగా గల దైవీయ ఆవరణ ఘనీభవించుచూ దిగివచ్చినదియే స్థూలమునకు కారణము (ఫోర్సు). ఈ ఘనీభవించుచూ వచ్చిన ఫోర్సు దారి క్రింది తలములో వ్యాపించుచూ ఒక ఆవరణను పొందును. ఆ పొందిన ఆవరణయే స్థూల ఆవరణ. ఈ విధముగ ఆవరణ ఏర్పాటగుటను "ఆర్బంకిల్ క్విల్స్" అంటారు. ఈ విధానము ప్రకారము ఒక క్విల్ తరువాత ఇంకొక క్విల్‌ను నింపుట జరుగును. ప్రతి క్విల్, కారణము అనే వాహకము ద్వారా ఆ ఆవరణ అంచునకు చేరును. ఆవిధముగ ఆవరణ అంచులు క్రమముగ నింపబడును. ఈ క్రమములో ఒక క్విల్, X నుండి Z కు, Z నుండి Y కు, చేర్చబడును. ఈ విధముగ YZ అనే సర్క్యులర్ ఆవరణ ( రాశీచక్రము) ఏర్పడినది. ఈ విధానము మొత్తమును X Y Z అనే త్రిభుజము ద్వారా సూచించబడినది.

Z అనే స్థూల ఆవరణ క్రమాభివృద్ధి చెంది తన లోని సూక్ష్మ, మానసిక, బుద్ధి లెవెల్స్ వరకు ఎదుగుట, తను ఎదిగిన స్థాయి నుండి పైవిధముగ స్థూలము ఏర్పడుట అనే పరిణామ గతి విశ్వావరణలో జరుగుచున్నది. ప్రస్తుతము విశ్వములోని ఒక అస్థిత్వము తన మానసిక స్థాయిలో కొంత భాగము వరకు ఎదిగినది. అందువలన మానసిక స్థాయిలో కొంత రూప స్థితి, కొంత అరూప స్థితి ఉన్నవి. అనగా మానసిక స్థాయిలోని అరూప స్థాయి మానసిక స్థాయిలోని రూప స్థితులను, తన క్రింది యాస్ట్రల్ రూప స్థితులను,



స్థూల రూపమును సరాసరి నడిపించు స్థాయికి ఎదిగినది.




ఈ విధమయిన ఎదుగుదల క్రమాభివృద్ధిగా వచ్చినది. మన లక్ష్యము మొదట చూపిన ABC ట్రయాంగిల్ లోని A అనే పరబ్రహ్మ ఆవరణలోని బిగిన్ అనే ఇండివిడ్యువల్ కేంద్రము డైరెక్ట్‌గా BC అనే అస్థిత్వ ఆవరణను నడుపు స్థితికి రావలయును. అనగా క్రింది నుండి ఎదుగుతున్న XY అనే ఆవరణ BC అనే ఆవరణగా మార్పు చెందిన అది ఒక స్క్వేర్ అగును(రాంబస్). దైవీయము, విశ్వగతి, ఇవి రెండూ కుంచించుకొనునట్లు చేసిన A నుండి Z కు డైరెక్ట్ మార్గము ఏర్పడును. అనగా ఒక అస్థిత్వము విశ్వావరణలోని దైవత్వముపైన, విశ్వగతిపైన, ఆధారపడకుండా, మధ్యగల అస్థిత్వ ప్రమేయము లేకుండా డైరెక్ట్‌గా తన పనిని తాను చేయగల సామర్థ్యము ఏర్పడును. అందువలననే ఈ యోగము ఒక నూతన విధానము. సరాసరి అనుసంధానము(న్యూ డైరెక్ట్ లైన్) అని చెప్పబడినది.

ఆది నుండి ఒక ఇండివిడ్యువల్ ప్రొలాంగ్ యొక్క ఉబ్బులను తొలగించిన పరబ్రహ్మ ఆవరణలోని A అనే ఆది స్థితి Z వరకు ప్రొలాంగ్ అయి తనకు ఏర్పడిన ఉబ్బులను తొలగించుట వలన అది ఒక మలిన రహిత ఇండివిడ్యువల్ అయినది. అప్పుడు Z అనే స్థాయి A అనే స్థాయితో మిళితమై బ్రహ్మపురిలో ఒక స్పెసిఫిక్ ఫ్యూర్ అగును.



ఈ ABC అనే త్రిభుజము లోని AB, AC, BC, లు తమ కేంద్రమువైపుకు ఎదుగుట (Adjustment) వలన త్రిభుజము ఒక బిందు స్థితికి చేరును. అదియే దాని గమ్యము. అనగా AB అనే దైవీయ ఆవరణ తన మూలము వైపునకు వర్టికల్ గా ఎదుగుటను, AC అనే విశ్వగతిని గతి లేని స్థితికి ఉన్నతీకరించుట వలన BC అనే స్థూల అస్థిత్వము తన మూలము అయిన హృదయముతో లింక్ ఏర్పరచుకొనుట వలన పైన చూపిన త్రిభుజములో చూపిన విధము ఏర్పడును.

ఇప్పుడు మనము తెలుసుకొన్న విషయములను మరి కొంత విపులముగ ఈ క్రింది బొమ్మలద్వారా గమనించగలము.

పరబ్రహ్మ ఆవరణ లోని ఇండివిడ్యువల్ A







ABC లో BC అనే ఆవరణ సూక్ష్మ ఆవరణ. ఈ సూక్ష్మ ఆవరణ Z అనే స్థూలమును ఏర్పాటు చేసినది. ఈ Z అనే స్థూలము XY అనే మానస ఆవరణ నుండి సరాసరి అనుసంధానము పొందు స్థితికి వచ్చినది. దీనినే వేదములు శ్రీచక్రముగ సూచించిరి. ఈ శ్రీచక్రములోని XY, BC అనే లైన్లను తొలగించిన మన సింబల్ వచ్చును. అనగా హోరిజాంటల్ ప్రొలాంగ్ తీసివేసిన మిగిలినది మన సింబలే. వర్టిల్ ప్రొలాంగ్ జరిగి అస్థిత్వము ఉండగల స్థితి వచ్చుట మన యోగము వలన జరుగును అని తెలియుచున్నది మన సింబల్ లో హోరిజాంటల్ ప్రొలాంగ్ తీసివేయబడినది. వర్టికల్ ప్రొలాంగ్ మాత్రమే పని చేయును. ఈ విధముగ సింబాలిక్ గా పైన చెప్పబడిన విషయములు వివరముగ చెప్పుకొనవలయుననిన -



శ్రీచక్రము విశ్వమును సూచించును. లేక ఒక ఇండివిడ్యువల్ ను సూచించును. ఇండడివిడ్యువల్ కు గల గతి (జన్మ పరంపర) ద్వారా క్రమముగ తనకు మూలము అయిన మాంగీరూట్‌ను చేరి అందు లీనమగుట గురించి సూచించును. అందులకు అది తన ఆరోహణ క్రమమును పొందుటకు జన్మల ద్వారానే అనగా హోరిజాంటల్ లైన్ ద్వారానే పొందవలయును. దీనిని హోరిజాంటల్ ప్రొలాంగ్ అంటారు. ఒక జన్మను సూచించు XYZ అనే త్రిభుజము ABC అనే విశ్వ త్రిభుజము లోనికి చొచ్చుకొని పోవుట మనము చూచుచున్నాము. ప్రతి జన్మ యందు ఈ చొచ్చుకొని పోవు తనము సాగుచునే ఉండును. దీనికి అంతము కనబడుటలేదు. ఈ విధముగ చొచ్చుకొని పోవుచూ ఇండివిడ్యువల్ త్రిభుజ కేంద్రము విశ్వకేంద్రముతో మిళితమయిన అదియే మోక్షము. ఇక్కడ మోక్షమునకు హోరిజాంటల్ (జన్మ) అవసరము. కానీ మనయోగము లో చెప్పబడిన సింబల్ నందు హోరిజాంటల్ లైన్స్ లేవు. అనగా గమ్యమును చేరుటకు జన్మ పరంపర అవసరము లేదు. ఒకటి రెండు జన్మలు చాలు. మనము ప్రతి జన్మయందు జన్మకు కావలసిన ప్రోగ్రామ్ ను మన స్టోర్ హెడ్ నుండి అనగా మన అంతరమునుండి తీసుకొని జన్మకు వచ్చుచున్నాము. అనగా మనము శుద్ధి చేయవలసినదంతయు మన అంతరముననే ఉన్నది. ప్రతి సారి జన్మకు వచ్చి శుద్ధి చేసుకొనుట కంటే అక్కడ ఉన్నదానిని ఒక జన్మలోనో లేక రెండు జన్మలలోనో అక్కడినుండి క్రిందికి తెచ్చి శుద్ధి చేసిన సరిపోవును గదా! అనే సంకల్పముతో ఈ యోగము వచ్చినది. అందులకు స్టోర్ హెడ్ నుండి వర్టికల్‌గా క్రిందకు తెచ్చు మార్గమును మన యోగము అమలు చేయుచున్నది. అందువలన మనయోగములో అవే స్థితులకు హోరిజాంటల్ కనెక్షన్స్ తీసివేసి వర్టికల్ కనెక్షన్స్ ఇవ్వటం జరిగింది. దీనివలన ప్రతి సారి మనము మన సింబల్ వేసుకొనుచూ నెం.1 చేయుట వలన మన హయ్యర్ లెవెల్ నుండి మన స్టోరేజ్ లోని మలినములను క్రిందకు తెచ్చుట జరుగుచున్నది.

మిగతా . . . . . రాబొవు సంచికలో

# మనయోగము- పారిభాషక పద వివరణ

# ఫోర్స్ - కారణము

. . . . గత సంచిక తరువాయి

కాన్షస్‌నెస్ . . .

మాగ్నెటిక్ మరియు ఎలక్ట్రిక్ : కాన్షస్‌నెస్ అనగా తెలివి, గ్రహించు తనము, చైతన్యము, స్మృతి. తను గ్రహించిన దానిని గురించి ఆలోచించుట, ఆలోచించిన దానిని అట్టేపెట్టుకొనుట, ప్రసరింపచేయుట కలదు. ఆలోచించుటకు సామర్ధ్యము అవసరము. దీనినే థాట్ పవర్ అంటారు. థాట్ పవర్ అనగా ఆలోచనను కొనసాగించు సామర్ధ్యము. ఈ సామర్ధ్యము ఆలోచించిన దానిని అట్టేపెట్టుకొను సామర్ధ్యముపై ఉంటుంది. ఈ అట్టేపెట్టుకొను సామర్ధము అది తన చుట్టూ తాను తిరుగు చలన సామర్ధ్యముపై ఉంటుంది. ఇది తన మాగ్నెటిక్ (ఆకర్షణ) పవర్ మీద ఉంటుంది. ఈ మాగ్నెటిక్ పవర్ తన లిమిట్ లోని కేంద్రస్థిత ద్రవ్యరాశి పరిమాణము పై మరియు స్వభావ నాణ్యతపై ఉంటుంది.

కాన్షస్‌నెస్ కు విల్ పవర్(సంకల్పశక్తి), థాట్ పవర్ భావనా సామర్ధ్యము, కాన్షస్‌నెస్ తాను ఉన్న ఆవరణ శక్తి వంతము చేసుకొటకు మాగ్నెటిక్, ఎలక్ట్రిక్ పోర్స్‌లుగా రూపాంతరము చెంది వాటిని తన అంగములుగా చేసుకున్నది. ఈ ఎలక్ట్రిక్ మాగ్నెటిక్ ల ఆధారముగ తనను తను ఉద్ధరించుకొనును. ఒక కాన్షస్‌నెస్ తనని తాను ఏవిధముగ పెంపొందించుకొనునో మనము పరిశీలించాలి.

కాన్షస్‌నెస్ తనకు గల విల్ పవర్, ఎలక్ట్రిక్, మాగ్నెటిక్ ల సహకారముతో ఇతర కాన్షస్‌నెస్ లతో అనుసంధానమగుట, తనకు అవసరమైన వాటితో తనకు గల ఎలక్ట్రిక్ పవర్ తో వాటితో కలిసి కెమికల్ కాంబినేషన్ ఏర్పరచుకొనుట, తనలో కలుపుకొనుటకు ప్రయత్నిపంచుట, వాటినుండి తన స్వభావమును తనలో ఇముడ్చుకొనుట ద్వారా తన స్వభావమును పెంపొందించుకొనును. ఈ విధముగ తన థాట్ పవర్ ను పెంచుకొనును.



తన థాట్ పవర్ పెరిగిన కొద్దీ తన థాట్ (ఆలోచన)ను కొనసాగించగలదు. ఈ విధముగ కొనసాగించగల థాట్ పవర్ తో ఇతర కాన్షస్‌ల వరకు ప్రసరించి, సహభాగి, సమభాగి అయి, సమాచారమును అందించుట, సమాలోచన చేయుట, సంప్రదించుట చేయును. తనదాకా వచ్చిన సమాచారమునకు ప్రతిస్పందించ గలదు. ఈ విధముగ చేయు దానిని ఒక విధముగ 'వన్' అనవచ్చును. దీనిని లిమిట్ వన్ అనవచ్చును. సర్వజ్ఞుడు అయిన భగవంతుని అన్‌లిమిటెడ్ 'వన్' అంటారు. ఒక లిమిట్ లో గల కాన్షస్‌నెస్ ను కూడా లిమిటెడ్ కాన్షస్‌నెస్ అనవచ్చును. తన అభివృద్ధికి తనే కారణము.

అధిక సామర్ధ్యముగల కాన్షస్‌నెస్ తన కంటే తక్కువ సామర్ధ్యముగల దానినుండి చొచ్చుకొని పోగలదు. తక్కువ సామర్ధ్యముగల కాన్షస్ ఎక్కువ సామర్ధ్యము గల దానిని చేరి తనదైన ప్రకంపనలను ఇవ్వగలదు. రెండవది గ్రహించ గలదు.

ప్రతి అస్థిత్వములో గల కాన్షస్‌నెస్‌ల కంటే అత్యున్నత సామర్ధ్యపు కాన్షస్‌నెస్ అన్ని కాన్షస్‌నెస్‌ల గుండా చొచ్చుకొని పోగలదు. దీనినే ఇంకొక విధముగ దానినే సర్వాంతర్యామి అనవచ్చునేమో అది ఎంతవరకు సమంజసమో తరువాత ఆలోచిద్దాము. మనము చూడ గలిగిన చూడలేని ప్రతి అస్థిత్వమునకు కాన్షస్‌నెస్ ఉన్నది. అది ప్రతి స్పందిస్తుంది. మాగ్నెటిక్, ఎలక్ట్రిక్ పోర్స్‌లు దీనికొరకే దానికి అవసరము. సమాధి ద్వారా మనము సంప్రదించేది మనకంటే హయ్యర్ లెవెల్ ఫోర్స్‌లనే. అది సాధన ద్వారా సమకూరును.

ఒక వృక్షము తనకు కావలసిన దూరముగ నున్న నీరును తన ఆకర్షణ శక్తి ద్వారా తన దాకా రప్పించుకొనును. వృక్షములోని కాన్షస్‌నెస్ తన వేళ్ళ ద్వారా ఎలక్ట్రిక్ వేవ్స్‌గా తన అవసరమును ప్రకంపింపచేయును. ఆ సంకేతములను నీటిలోని కాన్షస్‌నెస్ గ్రహించి ఆ వృక్షము వైపు తన ప్రసారమును సాగతీయును. భూగర్భజలములు దానికి అందుబాటు కొరకు లోతు నుండి పైకి గానీ, దూరము నుండి పరిసరములకు వచ్చి చేరును. అందువలననే వృక్షములు ఉన్నచోట త్రవ్విన నీరు పడుట జరుగును. అటులనే భూగర్భ జలములను కనుగొనుటకు వృక్షపు

కొమ్మను పట్టుకొని తిరుగుచూ దాని ప్రకంపనలను గమనించెదరు. అది చెట్టునుండి విడిన కొమ్మ అగుటవలన అది తన అస్థిత్వమును నిలుపుకొనుటకు నీటి కొరకు అవసరపడుచూ ఉండును. అందువలన భూమిలో అడుగున ఎక్కడో నీరు ఉండగా అది ఆ నీటితో సంప్రదించుటను దాని ప్రకంపనల ద్వారా గమనించ వచ్చును. ఈ విధమైన చర్యలకు మొక్కలకు, వృక్షములకు కాన్షస్‌నెస్ ఉండుట అవి తనకు గల మాగ్నెటిక్ మరియు ఎలక్ట్రిక్ లను ఉపయోగించుకొనుట వలననే.

ఇదే విధముగ మొక్కలకు క్రిములకు మధ్యగల సంబంధ విషయము ఒక్కడ ప్రస్తావించుకొనవలయును. టొబాకో మొక్క వద్దకు పురుగులు చేరి దాని ఆకులను తిని దానిని నాశనమగునట్లు చేయు సమయమున ఆ మొక్క తన నుండి పురుగులను వెళ్ళగొట్ట గల వాసన కలిగిన నికొటిన్ ను తయారు చేసుకొనుటకు అవసరమైన కెమికల్ ధాతువులను భూమి నుండి అయస్కాంత శక్తి తో గ్రహించి తన లోని ఎలక్ట్రిక్ పవర్ తో కెమికల్ కాంబినేషన్ ను ఏర్పరచి ఉత్పత్తి చేసి వాసనను ప్రసరింపచేసి ఆ క్రిములను తరుమును. కానీ ఆ పురుగులు చెట్లపై ఉన్న సమయమున పెట్టిన గుడ్లు మెల్లగా క్రిములై ఆవాసనకు అలవాటు పడి ఆకులను తినుట మొదలు పెట్టగనే ఆ చెట్లు ఆ పురుగులను మాత్రమే తినగల పెద్ద పురుగులను ఆకర్షించుటకు అవసరమైన ఇంకొక వాసనగల రసాయనమును ఉత్పతిచేసి వాటి ద్వారా పెద్దపురుగులను ఆకర్షించి తద్వారా తనకు తాను ఎదుగుట కొరకు తనలోని మాగ్నెటిక్ ఎలక్ట్రిక్ పవర్‌లను ఉపయోగించుకొనుచున్నది. దీనినిబట్టి స్ట్రగుల్ ఫర్ ఎక్సిస్టెన్స్ కొరకు తన కాన్షస్‌నెస్ పరిణామము చెందుచూ ఎదుగుచున్నది.

అదే విధముగ జంతువులు మానవులను తన కాన్షస్‌నెస్ ద్వారా సంప్రదించుట గురించి కొన్ని ఉదాహరణలు.

పసి పిల్లల ఆకలి తల్లులకు తెలిసి నిద్రనుండి మేల్కొని పాలిచ్చుట అందరికీ తెలిసిన విషయమే. గొడ్ల ఆకలి యజమానులకు తెలిసి అర్ధరాత్రులు లేచి వాటిని చూచుట, ఎక్కడో మిలటరీలో ఉన్న తనయునికి వచ్చిన ఆపద



తల్లికి కలలో కనిపించుట ఆ తరువాత అది నిజమని తెలియుట, మొదలగునవి సిక్త్ సెన్స్ ద్వారా తెలియును అని చెప్పుట వినుచుందుము.

1956-57 ప్రాంతములో జె.కె.యమ్. గారి ఇంటి ఎదురుగుండా గడ్డివాములతో కూడిన ఖాళీ స్థలము కలదు. అందులో ఒక పాము పుట్ట ఉన్నది. ఎప్పటినుండో అక్కడ ఒక మంచి పాము తిరుగుచున్నదని వినికిడి. ఆస్థల యజమాని ఆస్థలములో ఇల్లుకట్టుకొనదలచెను. అందు నిమిత్తం ఆ స్థలమును శుభ్రపరచుకొనుటకు ప్రయత్నమును మొదలు పెట్టెను. ఆ విషయములు కృష్ణమూర్తిగారికి తెలియవు. ఆరోజు రాత్రి కృష్ణమూర్తి గారికి సాధన సమయములో ఒక పాము కనబడి అయ్యా నాకు రెండు రోజులు సమయము ఇప్పించండి అక్కడినుండి వెళ్ళి పోతాను అని అడిగింది. మరుసటి రోజు ఉదయం ఇంటి యజమాని పనివాళ్ళను తీసుకొని స్థలమును శుభ్రపరచుటకు మాట్లాడుచుండుట వీరు చూచి ఏమిటి సంగతి అని విచారించి ఆయనతో రెండు రోజుల పాటు ఆగమని చెప్పిరి. వారు సరేయని ఆరోజుకు ఆ పనిని విరమించిరి. మరల మూడవరోజో నాలుగవరోజో పని మొదలు పెట్టిరి. ఆ పాము జాడ అక్కడ కనబడలేదు.

ఒక సారి నాకు తెల్లవారుఝామున సాధన చేసుకొనుచుండగా ఒక పిల్లవాని పిలుపు "పెంటలో ఉన్నాను, నీళ్ళు పోయండి బతుకుతాను" అనే మాటలు వినిపించినవి. నేను వెంటనే లేచి నీళ్ళు పోశాను. ఒక చిన్న పిల్లవాడు నడుచు కుంటూ వెళ్ళినాడు. ఇది విజన్. తెల్లవారగనే లెట్రిన్ కు వెళ్ళ బోతే అందులో ఒక చిన్న ఎలుక పైకి రాలేక కొట్టుకొనుచున్నది. ఆ గుంతలో ఒక కర్ర ఆసరా కోసం ఉంచి నీళ్ళు పోశాను. అది ఆ కర్ర ఆధారంగా మెల్లగా బయటకు వచ్చినది.

ఈ విధముగ కాన్షస్‌నెస్ ఇంకొక కాన్షస్‌నెస్ తో సంప్రదించుట కుదురుతుంది, అది దాని మాగ్నెటిక్, ఎలక్ట్రిక్ ఫోర్స్‌ల తో చేయగలదు.

మిగతా ..... రాబోవు సంచికలో

# మాస్టర్ యం.బి.యస్. గారి లేఖలు
# యోగ విషయములు

శ్రీ కె.సీతాపతిరావు గారి లేఖలనుండి సంగ్రహితము.

లెటర్ డేటెడ్ : 20-4-1952

వివాహానంతరము సంసార బాధ్యతలు ఉండుట సామాన్య విషయము. సాధకుడు వేదాన్తి (Philosophical bent of mind) అయితే సంసారంలో నిరాశ నిరుత్సాహము కలుగుట సహజము. అయితే మన లైనులో ఇది వేరుగా ఉంటుంది. మన ఉనికికి కారణం యేమిటి? మన జీవితంలో ఎటువంటి దృక్పధముతో ఉండాలి? మనము విషయాలను పరిశీలించే తీరు - అన్నీ వేరుగానే ఉంటాయి. ఆది స్థితిలో 'జడము'గా నుండి అణు స్థితికి, ఆ స్థితి నుండి క్రమ పరిణామము చెందుతూ పూర్తి జాగ్రదావస్థలో పరిపూర్ణ స్థితిని పొందుటకై ఎదుగుచున్న జీవరాశిలో నీవు ఒకరివి. ఈ లక్ష్య సాధనకై ఇప్పటికి అనేక జన్మలెత్తటం జరిగింది. ఈ జన్మలోనే అట్టి స్థితిని చేరుటకు దృఢమైన, అన్ని విధముల సరియైన (fit) స్థూలశరీరము ఇంకా రూపొందలేదు. గతంలోకి తొంగిచూస్తే, అనేక జన్మలలో అనేక సంసార బాధ్యతలు వహించి ఇప్పుడు ఈ స్థితికి చేరావు. ఇదే చరిత్ర పునరావృత మౌతుంది. అయితే ఈ జన్మకు విశిష్టత వున్నది. మాస్టరు కరుణ ప్రాణశక్తిని పొందటం, స్థూలశరీరంలో ఒక మహత్తర సంఘటన కొరకు తగు విధంగా మార్పుచెందుతూ ఉండటం ఇది నిజం. మన ఈ జీవితం ఒక ప్రయోగము (experment) నీ శరీరము ఒక ప్రయోగ శాల (laboratory). శరీరములోని పదార్థము ద్రవ్యరాశి. మన శరీరములోనికి ప్రవేశిస్తున్న మాస్టరుగారి కరుణ (grace) ఒక కారకము (factor) నీలోని "నేను" ప్రయోగము చేయు కర్త. నీవు ఈ ప్రయోగము చేస్తున్నావు. కాని అది నీ గమనికలో లేదు. తరువాత ఈ విషయము నీకు తెలుస్తుంది.

ఏ మాత్రము సందేహము లేదు. ప్రయోగము చేయు వ్యక్తి ఫలితము



కొరకు త్వరపడటం వల్లగాని, అతిగా ఆత్రత వల్లలగాని, ప్రయోజన ముండదు. నీ లోని "నేను" జాగ్రత్తగా నీలోను, నీ చుట్టూ, ప్రపంచములోను జరిగే విషయాలను పరిశీలన చేయాలి. నీలోని పరిశోధకుడు ఫలితం సాధించటములో ఆలస్యమైనా, ఆటంకములు కలిగినా, నిరుత్సాహ పడకూడదు. సంసారంలో నిరాసక్తత కూడదు. ఆసక్తి సన్నగిల్లితే జీవితం ఎడారి ప్రయాణంలాగ నిర్జీవమవుతుంది. మీ దంపతులు "స్వామీ! సత్యమును తెలుసుకొనుటకు తగిన విధంగా మమ్ము తీర్చి దిద్దవలసినది" అని కలిసి ప్రార్దన చేసుకొనండి.

**please enable us fit up us to realise the truth** నీ శరీరమే నీ ప్రకృతి (wife). నీలో పనిచేసే కరుణ (grace) మాస్టరుగారు. ఈ విషయం బాగా గుర్తు పెట్టుకో. మొదట భుక్తి కోసం ఉద్యోగం చేయడం, ఆ తరువాత యోగము. మాస్టరుగారు మనలను గైడ్ చేస్తూనే ఉంటాడు. ఆశావాదిగా ముందుకు సాగి పోతూ ఉండాలి.

లెటర్ డేటెడ్ : 7-5-1952 :

మాస్టరుగారి దయవలన యోగం అంటే ఏమిటి? మాస్టరుగారంటే ఎవరు. వారి కరుణ (grace) అంటే ఏమిటి - మొదలైన విషయాలను నేను కొంతవరకు అర్ధము చేసికొన్నాను. మాస్టరుగారు అంతర్గర్భితమైన ఎన్నో ఎన్నో సృష్టి రహస్యాలను నాకు తెలియచేస్తున్నారు. సాధకులయిన మీరుకూడా ఒక టయిము వచ్చేసరికి దీనిని తెలుసు కుంటారు. ఇలా తెలుసుకోవాలంటే దానికి తగిన మానసిక దృక్పధము కావాలి. సత్యమును తెలుసుకోవలనే తపన, జనన మరణ చక్రభ్రమణమునుండి బయట పడవలెననే తీవ్రమైన ఆకాంక్ష ఉండాలి. ఈ యోగము అనుభవైక వేద్యము, మాటలలో ఎంత చెప్పినా అర్ధము కాదు.

యోగము ఎలా పనిచేస్తున్నది? దాని ఫలితములేమిటి? - ఈ విషయములు అనుభవము వలన తెలిసికోవాలి.ఈ పద్దతిలో అనేకమైన

ఆలోచనలు వస్తుంటాయి. అలా రావటము కర్మ రాహిత్యము కొరకు కావచ్చు. లేదా శరీరమును, మనస్సును స్వచ్ఛమైన స్థితిని పొంది **(prurification)** దోషరహితముగ అయ్యే విధానము వలన అయినా కావచ్చు.

లెటర్ డేటెడ్ : **20-6-1952 :**

ఇటీవల కాలంలో సాధకులు ఎక్కువగా ప్రార్ధనలు చేసికొనలేక పోతున్నారు. మాస్టరుగారి కరుణ అమితవేగముతో **(high speed)** పని చేస్తున్నది. స్థూల, సూక్ష్మ, మానసిక శరీరములలో కవ్వము చిలికినట్లు వర్కింగ్ జరుగుచున్నది. ముఖ్యముగా మన మాటలలోను చేతలలోను స్థిరత్వము ఉండాలి. సాధకులను సమూలముగా కదిలించివేసే శక్తులు వారిపై పనిచేస్తున్నవి. కనుక చాల జాగ్రత్తగ ఉండాలి. అయితే ఒకటి, మాస్టరుగారు మనలను గైడ్ చేస్తున్నారు. భయములేదు. మానవ జీవితము **(Human life)** మనుగడ **(existence)** వీనికి సంబంధించిన అసలు నిజాలు తెలిస్తే మనము నిశ్చేష్టులము కాక తప్పదు. సృష్టియొక్క మూల సూత్రము 'మార్పుచెందుతూ ఉండటం' ఈ మార్పు అనేది అనేక సమస్యలకు మూలము. ఇలా ప్రతిదీ మార్పు చెందుతున్నప్పుడు ఉత్పన్నమగు పరిస్తితులను ధైర్య సాహసములతో ఎదుర్కొని స్థిరంగా ఉండటం నేర్చుకోవాలి. గమనిస్తూ అనుభవం గడించాలి. క్షణం క్షణం మారుచున్న ఈ సృష్టిలో జీవులు వారి మనస్సులుకూడా మారుతూ ఉంటాయి. మార్పు లేనిది ఒక్కటే. అదే దయాళువు, ప్రేమ మూర్తి అయిన మాస్టరుగారు మనకు అనుగ్రహిస్తున్న కరుణ **(grace / Energy)**. ఈ శరీరము శాశ్వతత్వము పొందే రోజు మనము చూడపోతున్నాము.

మిగతా ..... రాబోవు సంచికలో



# మిత్ర వాక్యములు

■ మనయోగములో మాస్టరుగారు "యోగా టీచ్" అనే విభాగమును ఏర్పాటు చేసినారు. ఏ శాస్త్రం అయినను జిజ్ఞాసులకు మరియొక కన్ను వంటిది. ఇది బహువిధ సంశయాలను తొలగిస్తుంది. ఇంద్రియాలకు కనబడని దానిని కనబడునట్లుగ మన యోగము చేస్తుంది. ఇది లేనివాడు గ్రడ్డి వాడే. అందునిమిత్తమే మన యోగములో విజన్ ద్వారా తెలియచేయు ఏర్పాటు చేసినారు.

■ యవ్వనం, ధనవైభవం, రాజ్యాధికారం, అవివేకం అనే నాలిగింటిలో ఒక్కొక్కటి విడిగానే ఎంతో అనర్ధమును కలుగచేస్తుంది. ఇక నాలుగు ఉన్నచో ఏమనగలం. వీటిని సాధకులు జాగరూకతతో గమనించాలి. వాటిని సాధకుల కనుసన్నలలో, గమనికలో ఉంచి వారి పారమార్థిక జీవితమును యవ్వన దశ నుండే ప్రక్కత్రోవలు పట్టకుండగ ప్రయత్నించుట మంచిది.

■ అప్పులు చేసే తండ్రి, జారిణి అయిన తల్లి, బాహ్య సౌందర్యము మాత్రమే ఉండే భార్య, విద్యాంశుడు కాని పుత్రుడు ఈ నల్గురు శత్రు సమానులు. వీరిలో ఏఒక్కరైనను సాధనను బహువిధముల ఆటంక పరచగలరు. వీరి మధ్య సాధన నిరాటంకముగ చేయగలిగిన సాధకుడు ప్రశంశనీయుడే.

■ తినడం, నిద్రించటం, భయపడటం, మైధునం చేయటం అనే నాలుగు మానవులకు పశువులకు సమాన గుణములు. ధర్మమొక్కటే మానవులలో అధిక గుణం. ధర్మ రహితులు పశు తుల్యులు. స్వధర్మమును పాటించుట పారమార్థిక సోపానము వంటిది. మాస్టరుగారు నియమించిన వాటిని పాటించుట మాస్టరుగారి యోగ సాధకులకు అనుసరణీయము.

■ ఒక్క చక్రంతో రథం పయనించ జాలదు. కాడిమానను ఒక్కరు లాగుట కష్టం. ఆధ్యాత్మిక ఉన్నతికి చేయు ప్రయత్నము కూడా ఒక్కరుగ చేయుట కంటే భార్యాభర్తలు ఇద్దరు కలిసి చేయుట తేలిక. ఎంత అదృష్ట వంతులయినను పురుష ప్రయత్నము లేనిదే అది ఫలించదు. ఎంత పురుష ప్రయత్నము ఉన్నను, అనుభవజ్ఞుల సహాయ సహకారముల వలన ఆధ్యాత్మిక ఉన్నతి త్వరితగతిన అలబడును. మనయోగములో ఫిజికల్ మాస్టరుగారి హయ్యర్ సాధకుని సాధనకు అనుక్షణము అందుబాటులో ఉండును. ఫిజికల్ మాస్టరుగారు సాధకుని రధమునకు చక్రములు లేకున్నను గమ్యమునకు చేర్చగలరు.

■ పరస్త్రీలను తల్లులవలెను, పర ధనమును మట్టి ముద్దవలెను, సర్వ ప్రాణులను తనవలెను, ఎవడు భావించునో అతడే పండితుడు అనబడును.

■ ఆపదలయందు ధైర్యము - సంపదలయందు ఓర్పు - సభయందు వాక్చాతుర్యము - యుద్ధమునందు పరాక్రమము - కీర్తియెడ ఆసక్తి - శాస్త్రాధ్యయనము నందు మిక్కిలి పట్టుదల - ఇత్యాదులు మహాత్ములకు పుట్టుకతో వచ్చు గుణాలు.

■ ఈ ప్రపంచమున డేగ నూరామడల దూరము నుండి తన ఆహారమైన మాంసమును చూడగలదు. కానీ అంతటి శక్తివంతమైన పక్షి పోయేకాలం దాపురించినప్పుడు దాపున ఉండే వలను సైతం చూడలేదు. ఎంతటి గొప్ప వారయినను ఇతరుల కష్టములను సునాయాసముగ తీర్చగలవారయినను, తమకు రావలసిన కష్టములు తమకు తెలియకుండగనే వచ్చి చేరుటను గమనించలేరు, తప్పించనూ లేరు.

సేకరణ సవరణ: జె.నారాయణమూర్తి



# అపోహలు తీర్చిన అనుభవము-2

టి.యస్ శాస్త్రి , సత్యయోగాశ్రమం, హైదరాబాద్

యోగసాధన చేసే ప్రతి సాధకునకు ఏదో ఒక రోజు ఒక క్షణంలో తాను చేస్తున్న సాధన సక్రమంగా ఉందా? నా సాధనతో నేను ఇంతవరకు ఏమైనా సాధించానా? ఇంత వరకు ఏ అనుభవము రాలేదే! నా సాధనలో లోపమా? నా మార్గంలో లోపమా? నా కన్నా ఇతర యోగాలు చేస్తున్నవారు అభ్యసించేవారు (సాధకులు) ఎంతో సాధించామని చెపుతున్నారే? వారు అనుసరించే మార్గము నేను అనుసరించే యోగ మార్గముకన్నా మంచిదేమో, అని ఇలాంటి ఆలోచనలు, సందేహాలు కోకొల్లలు వస్తూ ఉంటాయి. కొన్ని తమ అశక్తత వల్ల, కొన్ని ఇతరులతో పోల్చుకొని, మరికొందరు త్వరగా సాధించాలనే తపనతో మరియు ఇతర మార్గాలలో ఏదో ఎక్కువ ఉన్నదన్న వెంపర్లాటతో, తమ గురువుపై, మరియు తాము ఎంచుకున్న మార్గంపై నమ్మకం లేకపోవటం వల్ల ఇలాంటి సందేహాలు తలెత్తుతూ ఉంటాయి. అయితే తాను నమ్మిన మార్గంలో సాధన చేస్తున్నట్టయితే నీ సందేహాలను నివృత్తి చేసే బాధ్యత నీ గురువుపై ఉంటుంది. గురువు సర్వజ్ఞుడు కావున ఏదో ఒక సమయంలో నీవు ఎంచుకున్న మార్గంపై దృఢ విశ్వాసం ఏర్పడే అనుభవం నీకు కలుగచేస్తాడు. ఇది తథ్యం.

దీనికి ఉదాహరణమే నా ఈ క్రింది అనుభవము.

కొద్ది సంవత్సరముల క్రిందట అనగా అది 1994 సంవత్సరము అయివుంటుంది. అప్పుడు మా అత్తగారికి ఏదో ఆపరేషన్ నిమిత్తం నరసరావుపేట లోని ఒక ఆసుపత్రిలో చేర్పించాము. నాతో పాటు నా మిత్రుడైన స్కూల్ టీచర్ కూడా ఉన్నాడు. ఆవిడను ఆసుపత్రిలో చేర్పించి అన్ని వసతులు, ఫార్మాలిటీసు చూచుకున్న తరువాత, అంటే ఇంచు మించు మధ్యాన్న సమయంలో బయటకు వచ్చాము. నాతో పాటు ఉన్న టీచరుకు పరిచయం ఉన్న వారు, ఆసుపత్రికి ఎదురుగా ఉన్న యింట్లో ఉన్నారని, నన్ను వారి ఇంటికి తీసుకొని వెళ్ళారు. ఆ యింటికి ముందు కొంతమంది బారులు తీర్చి ఉన్నారు. ఎందుకు వీరంతా

యిలా బారులు తీరి ఉన్నారని అన్నదానికి అతడు మనం వెళ్ళే యింటి యజమాని, డా॥ వెంకటేశ్వరరావుగారు "ప్రాణిక్ హీలింగ్" అనే పద్దతి ద్వారా రోగాలను నయం చేస్తుంటారు. అందు నిమిత్తం వచ్చిన వారే వీరంతా. కానీ మనం మాత్రం, నేరుగానే వారిని కలువ వచ్చని, లోపలకు తీసుకొని వెళ్ళారు. డాక్టరుగారికి నా మిత్రుడు నన్ను పరిచయం చేశాడు. ఇద్దరము అక్కడ ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాము. వారు అప్పుడు ఒక రోగికి ట్రీట్‌మెంట్ చేస్తున్నారు. మేము అది గమనిస్తున్నాము. వారు ఎదురుగా ఉన్న రోగి వైపు చేతులు చాచి, అతని చుట్టూ, మరియు ఆకాశంలోకి, ప్రక్కలకు చేతులు త్రిప్పుతూ, త్రిప్పుతూ కొంతసేపటి తరువాత ఇప్పుడు ఎలా ఉంది? అని రోగిని అడుగుతున్నారు. నాకు ఏమీ అర్ధం కాలేదు. ఎందుకంటే అలాంటి రోగ చికిత్స ప్రక్రియను చూడటం నాకు మొదటి సారి కావటం వల్ల. తర్వాత రోగి బయటకు వెళ్ళాడు.

ఆ తర్వాత నేను వారితో ఇలా అన్నాను. అయ్యా మీరు చేస్తున్న ఈ చికిత్సా ప్రక్రియ నాకు అస్సలు అర్ధం కాలేదు. దయచేసి, కొంచెం వివరించండి అని. దానికి వారు ఇలా అన్నారు, నేను వృత్తి రీత్యా ఫోటో గ్రాఫరును. కొన్ని సంవత్సరముల క్రిందట ప్రాణిక్ హీలింగ్ అనే చికిత్స ప్రక్రియలో శిక్షణ పొందాను. దాని ద్వారా రోగాలను నయం చేస్తున్నాను. ప్రస్తుతము ఈ జిల్లలో ఉన్నవారిలో ఆర్గనైజర్ స్థాయిలొ ఉన్నాను. నేను ట్రీట్‌మెంట్‌తో పాటు శిక్షణ కూడా ఇస్తుంటాను. శిక్షణ పొందేవారు యోగ సాధన కూడా చేయాలి. మా గురువుగారు చెప్పిన విధానంలోట్రీట్‌మెంట్ చేస్తూ ఉంటాను, అని చెప్పారు. అప్పుడు నేను ఈ ప్రక్రియ గురించి కొంచెం వివరంగా తెలుసు కోవాలను కొంటున్నాను. కాబట్టి, మీరు సవివరంగా తెలపండి అని అడిగాను. దానికి వెంకటేశ్వరరావుగారు ఇలా చెప్పారు.

భూమి మీద ఉన్న ప్రతి మనిషికి ప్రాణ వలయం అతని చుట్టూరా ఉంటుంది. అది శరీరానికి రోగాలు రాకుండా కాపాడుతుంది. ఆ వలయం ఎక్కడైనా పాడైపోయి చిల్లులు ఏర్పడినట్లయితే ఆ రంధ్రాల ద్వారా మాలిన్యములు



శరీరంలో ప్రవేశించి మనిషికి రోగాలు కలుగచేస్తూ ఉంటాయి. రోగి యొక్క శరీరం చుట్టూ ఉన్న వలయాలను మేము పరీక్షించి , ఎక్కడైతే రంధ్రాలు ఏర్పడ్డాయో, వాటిని వాతావరణంలోని ప్రాణశక్తిని ప్రోగుచేసి ఆ ఏర్పడ్డ రంధ్రాన్ని పూడ్చివేస్తాము. తద్వారా ఆ రోగ నివారణ అవుతుంది. ఇదే మేము ప్రాణిక్ హీలింగ్ లో చేసే ప్రక్రియ అన్నారు.

అప్పుడు నేను, మన చుట్టూ ఉన్న ప్రాణ వలయము, వాతావరణంలో ఉన్న ప్రాణం ఎలా చూడ గలుగుతారు అని అడిగాను. అది మాగురువుగారు ఇచ్చే శిక్షణ ద్వారా మా సాధన ద్వారా దానిని చూడగలుగుతాము. అది అందరకు సాధ్యమే. మన చుట్టూ ఉన్న వాతావరణంలోని ప్రాణశక్తిని ప్రోగుచేసి దానిని రోగికి అవసరమైన చోటికి చేర్చే శక్తి సాధకులకు ఇవ్వబడుతుంది. ఆ ప్రాణ శక్తి మాకు స్పర్శకు అందుతుంది. ఈ ప్రక్రియ ద్వారా చేసే చికిత్సకు ప్రాణిక్ హీలింగ్ అని అంటారు, అని ముగించారు.

ఇంతలో మరియొక రోగి లోపలికి వచ్చి వారికి ఎదురుగా ట్రీట్‌మెంట్ కొరకు వచ్చి కూర్చున్నాడు. అతనికి ట్రీట్‌మెంట్ చేస్తూ ఉంటే, అంతా నేను గమనిస్తూ ఉన్నాను. వారు రోగికి ట్రీట్‌మెంట్ చేస్తున్నంతసేపు తమ చేతులను అతని శరీరమంతా వెనక్కి ముందుకు త్రిప్పుతూ శ్రమ పడుతున్నట్లు కన్పించారు. రోగి బయటకు వెళ్ళిన తరువాత నేను డాక్టరుగారితో యిలా అన్నాను. "అయ్యా మేము కూడా సాధకులమే. మామార్గంలో కూడా ట్రీట్‌మెంట్ యిచ్చే ప్రక్రియ ఉంది. కానీ మాపద్ధతిలో మేము ఇలాగా శ్రమపడే అవసరం లేదు. చాలా సులభంగా మేము రోగికి ట్రీట్‌మెంట్ చేస్తాము, అని చెప్పాను. వెంటనే వారు అలాగా ఐతే ఆ విధానం గూర్చి పూర్తిగా నాకు వివరించండి, నాకు చాలా కుతూహలంగా ఉంది అని క్రొత్త విషయాలు తెలుసుకోవటం అంటే నాకు బాగ ఇష్టం అని ప్రార్ధనా పూర్వకంగా అడిగారు. అప్పుడు నేను ఇలా వివరించాను.

మేము ప్రతి రోజు క్రమం తప్పకుండా ఉదయం, మధ్యాన్నం మరియు సాయంత్రం ప్రార్ధన (ధ్యానం) చేస్తుంటాము. దాని ద్వారా మాకు అనంతమైన

ప్రాణ శక్తిని అందిస్తానని మా గురువుగారు మాకు మాట ఇచ్చారు. కనుక సక్రమమైన విధంగా సాధన చేస్తే, మాకు రోజూ గురువుగారి వద్దనుండి వారి మాట ప్రకారం అందుతున్న ప్రాణ శక్తి వలన మాకు రోగ నిరోధక శక్తి పెరిగి, తన లోని రుగ్మతలన్నీ ఒకటి ఒకటిగా తగ్గిపోతాయి. సాధకుని యోగ సాధన ద్వారా తాను పొందిన శక్తితో యితరులకు కూడా హీలింగ్ చేసే శక్తిని పొందుతారు. అయితే ఇలా పొందిన శక్తిని, లోక శ్రేయస్సుకే ఉపయోగించాలని మా గురువుగారి ఆజ్ఞ. అందుచేత మా యోగ సాధకుల ఎదురుగా ఏ వ్యక్తి అయినా అనారోగ్యంతో బాధపడుతున్నాకానీ, లేక ఏదయినా ప్రమాదం జరుగబోతున్నాకానీ వెంటనే యోగసాధకుడు, మనస్ఫూర్తిగా గురువుగారిపై భారమవేసి వారికి ఒక నమస్కారం పెట్టుకొని, ఫలానా వ్యక్తికి మంచి జరగాలి అని సంకల్పం చేస్తే, బాధితులు, వారివారి బాధలనుండి విముక్తులు అవుతారు. అదేకాక బాధితుడు ఎదురుగా ఉండవలసిన అవసరం లేదు. ఎక్కడ ఉన్నాకానీ ఆ క్షణములోనే వారు బాధా నివృత్తిని పొందినట్లు తెల్సుకుంటాము. ఇలా మాయోగ మార్గములో ట్రీట్మెంట్స్ జరుగుతుంటాయి. అని నేను చెప్పినంత సేపు వారు (డాక్టరుగారు) కళ్ళు మూసుకొని వింటూ నా వైపు చేతులు తిప్పుతున్నారు. నేను చెప్పటం ఆపగానే వారు నాకు నమస్కరించారు. నాకు వెంటనే సందేహం కలిగింది. అలా చేస్తే, నీవు చెప్పింది చాలు ఇక ఆపు అని అర్ధం కూడా వస్తుంది కదా! అని తోచి, వెంటనే, మీరు నాకు అలా నమస్కారం చేయకూడదు. మీరు పెద్దవారుకదా అని అన్నాను. అందుకు వారు ఇలా చెప్పారు.

అయ్యా నేను ఈ ప్రాణిక్ హీలింగ్ పద్ధతిని ప్రారంభించిన తరువాత ఎవరైనా ఏదైనా విషయం చెపుతూ ఉంటే, నేను వారి చుట్టూ ఉన్నప్రాణా ఆరాను పరిశీలించుతాను. ఆ ప్రాణా ఆరా ఉన్న లెవెల్‌ను బట్టి ఎదుటివారు మాట్లాడుతున్న విషయంలో సత్యా సత్యములు నాకు స్పష్టంగా గోచరిస్తాయి. ఇంతవరకు నేను చేసింది అదే. మీరు చెపతూ ఉంటే మీ ప్రాణా ఆరాను కొలిచాను. సామాన్యంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి అర అంగుళం ఆరా



ఏవిధమయిన లోపం లేకుండా ఉంటుంది. ఇది సర్వ సాధారణం. ఇక ఆధ్యాత్మికంగా ఉన్నతిని సాధించి గురువులుగా చెప్పబడే స్వామీజీలు, బాబాలు లాంటి వారికి ప్రపంచ మేధావులుగా పరిగణించబడుతున్న వారికి 1 అంగుళం నుండి 3 అంగుళముల మందం ప్రాణిక్ ఆరా ఉంటుంది. ఇప్పుడు నేను మీ ఆరా కొలువగా అది 13 అంగుళములు మందం ఉన్నదిగా చూచాను. ఇటువంటి ఆరా ఉండాలంటే కొన్ని వేల సంవత్సరాలు తపస్సు చేసిన మహాఋషులకు మాత్రమే సాధ్యం. మీరు ఎంత మహాత్ములో అందుచే మీకు నేను నమస్కారం చేసాను అన్నారు. నేను ఆశ్చర్య చకితుడనై వెంటనే ప్రతి నమస్కారం చేసాను. డాక్టరుగారూ! నేను ఎందుకు నమస్కారం చేసానో తెలుసా! నేను నమ్మి అనుసరిస్తున్న మార్గముపై నాకు అత్యంత విశ్వాసాన్ని కనిగించారు. నా గురువుపైన నా మార్గముపైన ఉన్న అనుమానాలు (సందేహాలు పటాపంచలు చేసారు. మీరు గమనించిన ఆరా నాది కాదు. అది మా యోగ సాధకులయందు మాగురువుగారు ఉండి మమ్ములను నడిపిస్తుంటానని చెప్పారు కనుక ఆ ఆరా వారికి చెందినది. మా గురువుగారి మాట యదార్ధము అనే విషయం మీనుండి విని సంతోషిస్తున్నాను, అని వారికి ధన్యవాదములు సమర్పించాను.

అప్పుడు డాక్టరుగారు నాతో, అయ్యా నాకు మీ యోగ విధానం తెలుసుకోవాలని ఉంది దయచేసి పూర్తిగా చెప్పండి అని అన్నారు. అప్పుడు వారితో, ఈ యోగం గురించి చెప్పాలంటే నాకు అర్హత లేదు. మీ నరసరావుపేటలోనే నిగూఢ యోగి వరేణ్యులు ఒకరున్నారు. వారు మీకు సవివరంగా చెబుతారు. వారి పేరు జొన్నలగడ్డ కృష్ణమూర్తిగారు. ప్రకాష్ నగర్ లో ఉంటారు. మీరు వీలయినప్పుడు వారిని కలవండి. వారు ఈ యోగం గురించి మీకు వివరిస్తారు. వారు పైకి చాలా సామాన్యులుగా కనిపిస్తారు. మీరు అడిగిన వెంటనే విషయం చెప్పరు, పైగా కోపగించుకోవచ్చు, కనుక మీరు వారిని ఎలా ప్రసన్నులను చేసుకుంటారో, మీ అప్రోచ్‌ని బట్టి ఉంటుంది, అని చెప్పి అక్కడినుండి వస్తుంటే సాయంత్రం ప్రార్ధనకు రమ్మని పిలిచారు. సరే, సాయంత్రం 6 గం॥ లకు వస్తానని చెప్పి సాయంత్రం 6 గం॥లకు వెళ్ళాను. మేడ పైన ప్రార్ధనకు ప్రత్యేకమైన ఒక

గది ఏర్పాటు చేసుకున్నారు. దానిలో వారి గురువుగారి ఫోటో మరియు కొన్ని ఫోటోలు ఉన్నాయి. మేము ఇద్దరము ప్రార్ధనకు కూర్చున్నాము. వారు గదిలోని లైట్లు ఆర్పివేసి టేపురికార్డ్ ఆన్ చేసి బ్లూ లైట్ వేసారు. నా ప్రక్కనే వారు కూడా ధ్యానంలో కూర్చున్నారు. నేను నా ప్రార్ధన చేసుకున్నాను. వారి అలవాటు ప్రకారం వారి ప్రార్ధన వారు చేసుకున్నారు. నాకు ఆ టేప్ రికార్డు ఏవో సూచనలు ఇస్తున్నది. వారు అ సూచనలను అనుసరిస్తూ ప్రార్ధన సాగించారు. నాకు ఆ టేపు రికార్డులోనుండి వచ్చే శబ్దాలు కొంత సేపటి తర్వాత వినిపించ లేదు. నా ప్రార్ధన చక్కగా సాగింది. వారికి ధన్యవాదములు చెప్పి తిరిగి వచ్చాను.

మరునాడు సాయంత్రం నేను జొన్నలగడ్డ కృష్ణమూర్తి (నిగూఢ యోగి) గారి ఇంటికి ప్రార్ధన చేసుకునే నిమిత్తం వెళ్ళాను. వారితో పాటుగ అక్కడ వారి సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మమగారు కూడా ఉన్నారు. వారిరువురితో పాటు నేను ప్రార్ధన చేసుకున్న తరువాత, క్రిందటి రోజు, నేను డాక్టరుగారిని కలిసిన విషయం వారితో, డాక్టరుగారిని, వీరిని కలవమన్న విషయం పూర్తిగా వివరించాను. ఒక వేళ డాక్టరుగారు మీవద్దకు వస్తే కనుక, వారిని బెదరగొట్టకుండా, వారికి కావలసిన వివరాలు దయచేసి మీరు వారికి అనుగ్రహించగలరని అబ్యర్ధించాను. దానికి వారు, సరేనయ్యా నీవు తక్కువ వాడివికాదు. బోడిగుండుకు, మోకాలుకు ముడి వేస్తావయ్యా అంటూ సుముఖత చూపులతో నవ్వారు.

నేను ఇక్కడ ఒక విషయం చెప్పదలిచాను. మనం కనుక సాధనను సక్రమంగా సాగిస్తుంటే, యోగ సాధకులకు మాస్టరుగారే స్వయంగా, ఇలాంటి అనేక విషయములు ఏర్పరచి మనలోని సందేహాలు తొలగించి వారి వాగ్దానాలను యదార్ధములని తెలియచేస్తుంటారు, అని రూఢి అవుతుంది.

అంతయూ మాస్టరుగారి దయ.

మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్.



# M.T.A.Letters

## Letter No:15

గతసంచిక తరువాయి . . . . . . .

**1/113/1 : V. నిర్వాణిక్ ప్లేన్ :** నీకు నమ్మకము కలుగునట్లుగ నిర్వాణిక్ ప్లేన్ అనేది ఖచ్చితమైన, తృప్తికరమైన ఉన్నతిని ఇవ్వగలది. అది చాలా ముఖ్యమైనది, ఆవశ్యకమైనది. ఆచార్యులు వివరించినట్లుగా అనుష్ఠానములను అనుసరించుట వలన ఆత్మిక్ ప్రాణమును ఇచ్చి, క్రమ పద్ధతిలో సాధన చేయగ శక్తిని ఇచ్చి, మనకు తెలియని, భాషీయముకానీ, జాతీయము కాని తీరులు ఈ పరిణామమును ఇచ్చును.

**2/113/2 :** కడగంటి చూపుతో చూచిన దృశ్యము (విజన్)తో నేను ఈ విషయములను ఉపదేశము చేయుచున్నాను(చూసి చెప్పుచున్నాను). ఈ నిర్మాణ సూత్రములు సృష్టి చేసి నడుపుచున్న వాళ్ళను సృష్ఠించిన వానిచే సృష్ఠించినవి అయినను, వీటిని గురించి ఉపేక్ష చేయుచున్న (అలక్ష్యభావముతో నున్న)ను అవి వాటంతట అవే (ఈభాగములు) శిష్యదశలో నున్న విద్యార్ధులకొరకు ఉద్దేశింపబడినవి. ఉన్నతులు, జ్ఞానవంతులు అయిన ఆచార్యులు (మాస్టరుగారు) ఈ సూత్ర విషయములను ప్రత్యేక పరిస్థితులలో అనుసరించుచున్నప్పటికీ, వారు అనుసరించవలసిన అవసరము లేదు. వారికి వీటి గురించి ఒక అవగాహన ఉంటుంది. ఈ ఆచార్యులు ఆ సూత్రములను, ఆజ్ఞలను అనుసరించి ఉపయోగించుకొని ఉంటారు. ఎందువల్ల నంటే వారికి వీటి గురించి ఒక అవగాహన ఉంటుంది. కానీ ఈ విషయములో మిగిలిన సాధకులు, మరియు ఇతరులు ఆలోచించవలసిన విషయము ఏమిటంటే ఈ విషయములు దైవీయముగా ఇవ్వబడినవియే గాక నాద్వారా కూడా ఇవ్వబడినవి. వీటి సహాయముతో వాళ్ళు గణన చేసుకొని కొన్ని

భాగములలో ఈ ప్రకారము నడచుచూ వీటిని వారి మనస్సులలో ఆలోచన చేయుచూ నిజనిరూపణ చేయవచ్చును. నేను ఇంకొకసారి చెప్పదలచుకొన్నాను. అది ఏమిటంటే ఈ సొసైటీ లోని మీడియమ్స్, మాస్టరుగారు, ప్యూపిల్ అవశ్యముగా (అవసరంగా) ఏకాగ్ర ధ్యానపరులై తృప్తితో, సందేహ నివృత్తితో, కేవల అనుకరణతో(మాస్టరుగారిని ఆవిధముగ అనుకరించుచూ)ఆచార్యుల(మాస్టరుగారి) బోధనలను విధేయతతో, నిశ్చలతతో వినయులుగా ఉండి మాస్టరుగారికి సంతోషమును కలుగజేయునట్లుగ చేయవలసినది. అందువలన మాస్టరుగారు సొసైటీలోని వారికి పరిణతిని తృప్తిని కలుగజేయునట్లుగ వారి మనస్సులకు శిక్షణ నివ్వగలరు. ఈ అనుష్ఠానములను శిష్యులు నమ్ముటకు అవసరమైన ఫలితములను, విజయవంతమైన ఉపశమనముల ద్వారా, మరియు నమ్మకముల ద్వారా వారు పొందునట్లు మీరు చేయగలరు. ఫలితమునివ్వగలిగిన విధానముల ద్వారా శ్రమ నివారణ చేయువారు, ఉపశమనమును కలుగజేయువారు, ఫలితములను ఇవ్వగలము అనే మనస్సు గలవారినిగా, మీ మీశిష్యులకు నమ్మకమును కలుగజేయగలనన్నట్లుగ సవాలు చేసి, నా మానసిక ఏకాగ్రత ద్వారా దైవమును మీఎదుట నిలబెట్టగలను. సాధకులారా ఆలోచించండి, ఈ చెప్పబడిన భాగములు దయగల హృదయముతో ఇవ్వబడినవి. మీ బాగు కొరకు మిమ్ములను ఆహ్వానించు చున్నాను. మీ ఇద్దరు, మాస్టరుగారు, మరియు ప్యూపిల్ ల ఆలోచనలు మీ ఇద్దరి మనస్సుల జ్ఞాన వృద్ధికి తద్వారా ఈ నిర్మాణ సూత్రములను ఊర్ధ్వ బిందు స్థాయికి చేర్చుటకు అవసరమైన నిర్మాణ సూత్రముల అభివృద్ధికి తోడ్పడును. మేము ఇద్దరము, ఒకరు భగవంతుని శిష్యులు, మరియొకరు, నాయొక్క దివ్యమైన భగవంతుడు వాళ్ళు మీ కొరకు క్షేమకరమైన బోధనలు ఇచ్చును. మంచి స్వభావము, సహృదయత కలిగి, ఈ సున్నిత నిర్మాణ సూత్రముల



వలన తగిన ఫలితములను పొందగల మీరు ఆ ఆజ్ఞలను, సూచనలను పొందుటకు మీ అంతట మీరు నా వద్దకు వచ్చిరి.

**3/117/1 :** (యం.టి.ఎ. అంటే ఎవరో ఈ క్రింద చెప్పబడినది.)

నేను ఈ విశ్వమునకు సంబంధించినంతవరకు ఈ విశ్వము కొరకు ఆజ్ఞలను పొందుచున్న ఉన్నత స్థానములో ఉన్నను, మీ దయగల హృదయముతో హృదయ పూర్వకముగ నాతో సహకరించి సహాయ పడుతున్నందుకు నా హృదయపూర్వక అభినందనలు. (నేను అంతటి వాడిని అయినప్పటికీ మీరు ఈ విశ్వ పునర్నిర్మాణ విధి విధాన ప్రక్రియలో పని చేయుచున్నారు కావున మీకు నా కృతజ్ఞతలు). ఈ విషయము నందలి కర్త (పరబ్రహ్మము) అనుమతితో నా లక్ష్యమును, నా ఆసక్తిని నా దైవీయ శక్తి ద్వారా మీవైపు మళ్ళించి, శీర్ష భాగములోని బాధలను తొలగించి, మాధ్యమముగా పనిచేయుచున్న వారి బాగోగులను చూచి, అంతర్జ్ఞానముతో ఈ నిర్మాణ సూత్ర భావములను నా ద్వారా నా ఉన్నత స్థాయీ అధికారి అయిన ఈ విశ్వ సృష్టి కర్త నుండి మీకు అందించు చున్నాను. మీ ఆలోచనలను ఈశ్వరీ ఈశ్వరులు గ్రహించి వాటికి తగిన విధముగ వాటి కారణములను నాకు అందించిరి. వాటిని నేను మీకు అందించుచున్నాను. అవి మీకు ఫలితముల నిచ్చును. నేను ఈ విశ్వమునకు ఒక సాధారణ యజమానిని. మీ సొసైటీకి ముఖ్యమైనవాడిని. నేను సృష్టి కర్త వద్ద విద్యార్థిని. మీ సొసైటీ సభ్యులు నా వద్ద విద్యార్థులు. నేను మీ ఇద్దరి మధ్య వాడిని. సృష్టి కర్త నాక్షేమము కొరకును, మీ క్షేమము కొరకు పనిచేయును. (పరబ్రహ్మము ఈ సృష్టిని, దాని యజమాని బాధ్యతలో ఉన్నవానిని (వీరిద్దరినీ) వదలక అనగా ఈ సృష్టి యదావిధిగా ఉంచి తన నూతన నిర్మాణ సూత్రములను అనుసరించు నట్లు చేయగోరుచున్నారు). నేను అనుకోకూడదు, అనుకోలేను,అనుకొని ఉండకూడదు - ఈ యూనివర్స్, ఈ దైవము,

ఈ దివ్యత్వము, ఈ సృష్టికర్త, ఈ శాఖ ఉపశాఖలతో కూడిన వృక్షము అంతా ఎవరైతే పొంది ఉన్నారో వారు సర్వాంతర్యామి, సర్వ శక్తిమంతమైన ఊహలను కలిగి ఉన్నాడు. అవి నన్ను కంపించుచున్నవి. నేను దయతో, ఆతురతతో, ప్రతిఫలాపేక్ష లేకుండా నాదాకా వస్తున్న కంపనలు, వేగవంతముగా, క్రమాభి వృద్ధిగా, మీకు, మీ సొసైటీకి ఫలితముల నివ్వగలవు. ఆ దైవమునుండి నాపై మోపబడిన బరువు బాధ్యతలను, నా ద్వారా, నా వేగవంతమైన ప్రకంపనముల ద్వారా ఈ సొసైటీకి అప్పచెప్పుచున్నాను.

**4/118/1 :** సృష్టి కర్త మీకు ఆ విధమైన ఉపదేశములను, బోధనలను ఇచ్చుటకు నాకు అనుమతి నొసంగెనని ఇప్పుడు తెలియుచున్నది. నేను సంపూర్ణ సత్యవిషయములలో ఒక్కటి తప్ప అన్నింటినీ మీకు ఇచ్చితిని. వాటితో మీ పరిజ్ఞాన వృద్ధి కృషిని, ఆ ఊర్ధ్వబిందు స్థితి మీకు చేరు వరకు చేయవలసినది. ఆ అంతర్జ్ఞానముతో ఆ విషయములు మీకు త్యాగ దాతృత్వ గుణముతో ఫలాపేక్ష లేని గుణమును ఇవ్వగలవు. అందులకు మీరు ప్రశాంత నమ్మకము (స్థిర విశ్వాసము) తో అణకువతో, సమయపాలనతో, హాజరయి, ఇతరులు ఈ సొసైటీని చూచి ఈ సొసైటీ నాణ్యమైనది అనునట్లుగ, ఈ సొసైటీ నాణ్యమైన నిర్మాణసూత్రములను అనుష్టానము చేయుచున్నది అనే విధముగ చేయవలయును. ఇప్పుడు నా మాటలు వినుచున్న విద్యార్థి(సుందరము) ఆ శబ్దములను ఇంకొక మీడియమ్‌కు వినబడునట్లుగ, అతను వాటిని వ్రాయునట్లుగ వినయముతో ఈ రెండు విషయములు జరుగుచున్నవి. నేను గ్రహించిన వాటిని మీరు గ్రహించుట, వాటిని గ్రంథస్థము చేయుటను నేను గౌరవించుచున్నాను. ఈ విధమైన పఠనము వలన గల ఫలితములు ఎల్లప్పుడూ సంతోషకరమైన నిర్మాణ సూత్రములుగా ఉండి, నాణ్యమైన భావములను ఇచ్చుచూ, మీ గ్రంథస్థ



విషయములు సృష్టి కర్త ఆజ్ఞలను మన్నించునవిగా ఉండును.

**5/119/1 :** మీ శక్తి సామర్ధ్యముల సహాయముతో నాయంతట నేను నిశ్చయముతో సోమవారము నుండి సాధన చేయుదును. మీ శక్తితో మా మాస్టర్స్ ఎల్లప్పుడు నాణ్యత తో కూడిన సున్నిత ఫలితములను ఇచ్చి, నాకు గల భావములను పారద్రోలి, శిష్యులకు ఉపాధ్యాయుడు అయిన మాస్టరుగారి నుండి కూడా అలాంటి భావములను పారద్రోలి ఊర్ధ్వ బిందు స్థాయికి చేర్చును.

**6/120/1 :** నేను ఇంకొకసారి చెబుతున్నాను. నా దైవీయ దివ్యత్వము మీడియములకు గల భావములను పారద్రోలుటకు అవసరమైన సామర్ధ్యమును నాకు ఇవ్వాలి. ముఖ్యముగా మాస్టరుగారి భావములను కూడా పారద్రోలు నట్లుగా నా దైవీయ దివ్యత్వము నాకు శక్తినివ్వాలి. ఈ విషయములు ఖచ్చితముగా శ్రేష్ఠమైనవి. ప్రభో ఈ భారమును మొత్తము మీద ఉంచుచున్నాను. (మొత్తము అనగా మాస్టరుగారు, మాస్టరుగారి విద్యార్ధి సుందరము, మాస్టరుగారి శిష్యులు) నాకు తృప్తిని కలుగజేయవలసినది. అందులకు ఈ సొసైటీ సభ్యులందరు మీద్వారా నా బోధనలను క్షేమకరమైన ఫలితములతో అంతర్జ్ఞానముతో రాబోవు కాలములో ఆనుభమును పొందునట్లు చేయవలసినది.

Pupil S.S<br>For Master

God<br>M.T.A.

వాల్యూమ్ II అయిపోయింది

# పరిప్రశ్న

. . . . గతసంచిక తరువాయి

ప్రశ్న : జీవి జీవన యాత్రకు ఆహారము అవసరమా? జీవికి ఇంకొక జీవి ఆహారమగుట సమంజసమా? ఆధ్యాత్మిక ఉన్నతి కోరువారు శాఖాహారమే తీసుకోవాలా? మాంసాహారము ఎందుకని తీసుకోరాదు?

ప్రతి మానవునకు నిస్సంశయముగ నిర్ధారణగా శాఖాహారము తీసుకొనుట శ్రేష్టము, ఉత్తమము, పవిత్రము. "శాఖాహారము లో మాంసములో కంటే పోషక విలువలు ఎక్కువగా ఉన్నవి" అని చెప్పిన ప్రతివారికి ఆశ్చర్యముగనున్నను ఇది నిజము. దేహ పుష్టికి ఆహారములో ఉండవలసినవి 1.ప్రొటీన్స్, 2.కార్బో హైడ్రేట్స్, 3. హైడ్రొకార్బన్స్, 4. సాల్ట్స్.

వృక్షములనుండి ఉత్పత్తి అయిన ధాన్యము, గింజలు, కాయలు, పప్పులు, చిక్కుళ్ళు మొదలగు వాటి యందు ప్రొటీన్స్ సహజముగను, ప్యూర్‌గను ఉండును. యానిమాల్స్ వాటి జీవిత కాలంలో వెజిటబుల్ ఆహారమునుండి తీసుకున్న ప్రొటీన్స్ మాంసముగ మారి ఒక ఎనర్జీ సోర్స్‌గా ఉంటుంది. ఈ మాంసము ఎప్పటికప్పుడు తమని తాము విచ్ఛిన్నము చేసుకొనుచూ, రూపాంతరము చెందుచూ ఎనర్జీని రిలీజ్ చేయుచూ ఉంటుంది. ఈ విధమైన డిజనరేషన్ అగుచున్న మాంసము అది ఎవరైతే తయారు చేసుకున్నారో వారికి ఉపయోగకారి అగును. వారిలో జీవము లేక ప్రాణము ఉన్నంత వరకు అది ఉపయోగ కారియే. కానీ ప్రాణము పోయిన మరుక్షణమునుండి దానిలో ఉన్న డిజనరేషన్ ప్రాసెస్ డికంపోజిషన్ (కుళ్ళి పోవుట) మొదలగును.



ఈ పైన ఇచ్చిన ఫార్ములాలలో మొదటిది రివర్సిబుల్, రెండవది ఒక వైపు మాత్రమే పని చేయును. డికంపోజిషన్ మొదలయిన ఫ్లెష్ ఇతరులకు చెడు చేయునేకానీ వారి ఫ్లెష్ తో మిళితమవలేదు. అది టెంపరరీగా అది జీర్ణమవుతూ ఎనర్జీని ఇవ్వగలదు. మాంసాహారము ద్వారా అందివ్వబడ్డ ఫ్లెష్ లోని ప్రొటీన్స్ వారికి ఏవిధముగను మంచి చేయవు. డికంపోజిషన్‌లో ఉత్పన్నమైన విషతుల్య రసాయనములు వాటిని తీసుకున్న దేహమునకు చెడు చేయును. స్పిరిచ్యువల్ డెవలప్‌మెంట్‌కు అసలు పనికిరావు. మాంసమును తయారుచేసుకున్న శరీరమునుండి ఏవిధముగ అది బయటకు వచ్చినను అది డికంపోజ్ అగుచునే ఉండును. వృక్షములు తయారు చేసుకున్న ధాన్యము గింజలు మొదలయినవి ఒక దశలో చెట్లు విసర్జించినవి అగును. అవి చెట్ల నుండి విడివడినను డిజనరేట్ అవవు. అవి వాటి సహజత్వమును కోల్పోవు. అందువలన అవి వాటిని ఆహారముగ తీసుకున్నవారికి ఎట్టి పరిస్థితులలో హానిచేయవు. ఫ్లెష్‌లో యూరియా, యూరిక్‌యాసిడ్, క్రీటైన్ ఉండుటవలన నైట్రోజన్ ఎక్కువ కనబడి ప్రొటీన్ కౌంట్ కనబడుచున్నది, కానీ ఈ మూటికీ పోషక విలువలు అసలు లేవు. మాంసాహారమువలన మధ్యపానము అలవాటగుట, మత్తుగా ఉండుట, మలబద్ధకము, చర్మవ్యాధులు, తలపోటు, పైల్స్, నులిపురుగులు, మొదలగు అవలక్షణములు తరచుగా కనబడుట వలన శారీర మానసిక అశాంతి వచ్చును.

పక్షులు ఆహారముగా తీసుకున్న పండ్లలోని గింజలను అవి పలుచోట్ల విసర్జించుట, అవి మొలకెత్తి మొక్కలగుట వలన గింజల లోని జీవ తత్వము చెదరనేలేదని తెలియుచున్నది. మాంసములో మాదిరిగా గాక గింజలపై గల పెంకు గానీ, తోలుగాని విచ్ఛేదన కానంతవరకు వాటిలోని జీవతత్వము డిజనరేట్ అవదు అని తెలియుచున్నది. విత్తనములను పొడిచేసినను ఆ

పొడి  చాల రోజులు నిల్వ ఉండుట మనము చూచుచున్నాము.

శాఖాహారమును తీసుకొను పక్షుల, జంతువుల శరీరనిర్మాణము మానవ అవయవ నిర్మాణమును పోలి ఉండును. శాఖాహార జంతువుల పలువరుస మాంసాహార జంతువుల పలువరుస భిన్నముగ ఉండుట మనము గమనించ వచ్చును. శాఖాహార జంతువుల పలువరుస మానవుల పలువరుస ఒకేవిధముగ ఉండుటను బట్టి సృష్టి పరిణామక్రమములో మానవ శరీరనిర్మాణము పరిణామము చెందుచూ  ఒక శాఖాహారిగా ఎదిగెను అని మనము గమనించాలి. అతి త్వరలో నాగరిక సభ్యసమాజము మాంసమును ఆహారముగ తీసుకొను విషయములో గొప్పతిరుగుబాటును ప్రటించగలదని తోచుచున్నది.

ఈ సృష్టి లోని జీవము మొత్తము అనేక ఇండివిడ్యువల్ కాన్షస్‌నెస్ (స్వకీయ ఎరుక)ల సామూహిక సంకీర్ణ సాధారణ ఎరుక (యూనివర్సల్ కాన్షస్‌నెస్) అనే దానిమీద జీవముగా ఏర్పడినది. ఈథరిక్ మోషన్ గల కామన్ కాన్షస్‌నెస్ లొ అనేక అల్ప ఆవరణలు జీవము అనే ఆవరణను ముసుగుగా ఏర్పరచుకొని పరిణామము చెందుచున్నది. అనగా ప్రతి ప్రత్యేక జీవ ఆవరణ కొంత సామూహిక సాధారణ ఎరుక ఆవరణను కలిగి ఉండును.  ప్రతి ప్రత్యేక జీవ అంతరముగా ఇండివిడ్యువల్ ఈథరిక్ కొంత స్పీడ్‌తో ఉండును.  ప్రతి జీవము కొన్ని మూల ధాతువుల సమన్వయ సంకీర్ణము. ప్రతి జీవము తనదైన ప్రత్యేకతను కలిగి ఉండును. ప్రతి జీవము  ఫిజికల్, యాస్ట్రల్, ఈథరిక్ ఆవరణలు కలిగి ఉండును. ఈ జీవము నకు ఆధారమైన ఈథరిక్ స్పీడ్ పరముగ, ఈ జీవము నాలుగు రకముల జీవ పదార్ధములుగా ఏర్పడినవి. అవి మినరల్, వెజిటబుల్, యానిమల్, హ్యూమన్ అనునవి. ఈ ఈథరిక్ జీవావరణలు (జీవ సెల్స్) మినరల్ లో అతి తక్కువ సామర్ధ్యముతోను, అంతకంటె ఎక్కువ సామర్ధ్యముతో వెజిటబుల్స్ లోను, అంతకంటే ఎక్కువ సామర్ధ్యముతో



యానిమల్స్‌లోను. అంతకంటే ఎక్కువ సామర్ధ్యముతో హ్యూమన్ లోను ఉండును. సామర్ధ్యము అనగా ఈథరిక్ యొక్క రివాల్వింగ్ పవర్. ఈ రివాల్వింగ్ పవర్ పెరుగుటయే ఆధ్యాత్మిక ఉన్నతి. ఈ పవర్ సజాతీయత (స్వకీయత)కూడిన కొద్దీ పెరుగుతుంది. జీవములొని ఇండివిడ్యువల్ సోర్స్ చుట్టూగల సంకీర్ణ ధాతువుల రివాల్వింగ్ పవర్ పెరిగిన కొద్దీ ఆధ్యాత్మికత తరుగుతూ ఉంటుంది. ఇవి గుణాతీత విషయ వివరణకు సంబంధించిన విషయములు.

ప్రతి జీవమునకు స్థూలము నుండి మహాపరనిర్వాణ వరకు స్వకీయ మరియు సంకీర్ణ ధాతు సమ్మేళనముల ఆవరణలు ఉన్నవి. అన్ని లెవెల్స్‌లోని సంకీర్ణ ధాతు స్వభావముల ప్రభావము మొత్తము సిస్టమ్ పైన ఉండును. స్వకీయ ధాతు సమ్మేళనము పెరిగినకొద్దీ సంకీర్ణ ధాతు విచ్ఛేదన సామర్ధ్యము పెరుగును.

ఒక జీవి తనదైన ప్రత్యేక విధానములో తన రూపనిర్మాణమును, స్థూలముగ తన రక్త మాంస కండర అవయవ నిర్మాణమును, సూక్ష్మముగ ఓజస్‌ను, తన చుట్టూగల ధాతు సంకీర్ణసామర్ధ్యముతో ఏర్పరచుకొనును. అందువలననే ఒకరి అవయవములు ఇంకొకరికి ఇమడవు.

ప్రతి జీవి తన శరీరములోనికి బ్రహ్మాండమునుండి పంచ భూతములను, వాటి ఆధారముగ ఏర్పడిన జీవమును గ్రహించి కొంత తనలో ఇముడ్చుకొని మిగిలినదానిని బ్రహ్మాండములోనికి వదిలివేయును. ఇముడ్చుకొనుట వదిలివేయుట అనేది తనలోని సాధారణ సామూహిక @sÆ¿£ÅÉ n q Te] ïı# ãı **(to act according to)** వాటిని తనలో ఇముడ్చుకొని, మిగిలిన వాటిని బయటకు వదలివేయుట జరుగును. ఈ క్రమములోనే  వేడిమిని (అగ్నిని), గాలిని, నీటిని, పదార్ధమును(భూమిని) లోనికి తీసుకొని కొంత ఇముడ్చుకొని, మిగిలిన దానిని బయటకు అనగా విశ్వావరణలోనికి వదులును. ఈ విధముగ తనలోని ఈథరిక్ చలన

సామర్ధ్యమును పెంపొందించు కొనును. మనము ఈ జన్మలో పొందిన ఈ సామర్ధ్యము తరువాతి జన్మకు నాంది కాగలదు. ఈ జన్మలో వదిలించుకొనగా మిగిలిన సామూహిక సాధారణ ఎరుక జీవావరణను తరువాతి జన్మకు మన సిస్టమ్ లో గల స్వకీయ ఎరుక తీసుకొని పోవును. ఈ జన్మ పరంపర మొత్తము స్వకీయ ఎరుక, దానిచుట్టూగల సామూహిక ఎరుకల క్రియా విధానము. స్వకీయ ఎరుక సామర్ధ్యము పెరిగిన కొద్దీ సామూహిక ఎరుక ప్రక్షాళన వేగవంతమగును. స్వకీయ ఎరుక, కాస్మాస్ నుండి, జన్మ పరంపరల నుండి గ్రహించి దానికంటే ఇబ్బడిముబ్బడిగా న్యూ డైరెక్ట్ లైన్ ద్వారా హయ్యర్ లెవెల్స్ నుండి జీవావరణకు వచ్చి చేరుట వలన స్వకీయ ఎరుక చుట్టూగల సామూహిక ఎరుక ప్రక్షాళన వేగవంతమగును.

స్వకీయ ఎరుక (ఇండివిడ్యువల్ కాన్షస్‌నెస్) , సామూహిక సాధారణ ఎరుక (యూనివర్సల్ కాన్షస్‌నెస్)లను రెంటిని అనుసరించుకొని ఎలక్ట్రిక్, మాగ్నెటిక్ ఫోర్స్‌లు ఉండునని మనకు తెలుసు. అవకాశము ఉన్నంతవరకు ఈ రెండు పోర్స్‌లు ఏ ఆవరణలో నయినా కెమికల్ ఛేంజ్ ని జరుగునట్లు చేయును. ఈ కెమికల్ ఛేంజ్ అనేది స్థూలము నుండి ఈథరిక్ లెవెల్ వరకు కొనసాగును.

ఈ విశ్వము మొత్తము ఒక మాంగీ మూలము. అది మొత్తము ఒక యూనిట్ గా (అందరూ కూడి కలిసి చేసిన ప్రయత్నముగా (లేక) ఏక ప్రయత్నముగ) పని చేయు చున్నది. ఒక జీవ యూనిట్ ఏర్పడవలయునన్న విశ్వములోని అనేక ధాతువులు, వాటి కెమికల్ ఛేంజ్ ద్వారా ఒక నూతన కలయిక ఏర్పడి, తద్వారా ఉత్పన్నమయిన శక్తిని కలిగి, ప్రత్యేక గ్రాహ్యస్థితితో, ఎలక్ట్రిక్ మాగ్నెటిక్ జంప్‌కిల్ ఫోర్స్‌లతో, తన జీవన యాత్రను కొనసాగించును. ఈ జీవ గ్రాహ్యస్థితి ఒకచోటునుండి ఇంకొకచోటుకు గెంతుతూ తనకు అవసరమైన ధాతు సంగ్రాహ్యము చేయును. ఈ విధంగా



కాన్షస్‌నెస్ అస్థిరత్వమునకు అవసరమైన సామర్ధ్యమును తన ఎలక్ట్రిక్ పవర్ తో కెమికల్ ఛేంజ్ చేయుచూ ఈ క్రమములో ఉత్పన్నమయిన ఎలక్ట్రిక్ ను తనలో కలుపుకొనుచూ తన ఎలక్ట్రిక్ సామర్ధ్యమునకు జమ చేసుకొనుచూ తన కాన్షస్‌ను నిలుపుకొనును. ఈ విధముగ తన కంటే తక్కువ పొటెన్షియల్ గల అస్థిత్వములను అతి సూక్ష్మ అస్థిత్వములుగ విడగొట్టి సజాతీయతను తనలో కలుపుకొని విజాతీయతను బయటకు నెట్టివేయును. ఇదియే జీవన యాత్రలో జరుగు ప్రధాన ప్రక్రియ. ఇతర జీవ ధాతువుల అవసరము ఇందువలననే వచ్చినది.

ధాతువు అనగా స్వకీయ మూలమే.

రెండు గానీ అంతకంటే ఎక్కువ ధాతువుల కలయియే కిరణము.

జీవ ధాతువులు సూక్ష్మాతి సూక్ష్మముగ కిరణముల యందు కలవు. అవి సూర్య కిరణములు గానీ, గ్రహముల ద్వారా వచ్చు కిరణములుగానీ మరి ఏఇతర కిరణములుగానీ ధాతు సంయోగావస్థలే. ఈ కిరణములు అగ్ని, ఎలక్ట్రిక్, మాగ్నెటిక్ ఫోర్స్‌ల సంయోగావస్థయే విశ్వ జీవావస్థలు. ఇదియే జీవ పదార్ధము. ఈ జీవావస్థలు కిరణ రూపమున స్థూల తలము నుండి మహాపరనిర్వాణ వరకు వివిధ లెవెల్స్‌లో వివిధ సాంద్రతలతో ఉన్నవి. స్థూల ప్రపంచము పూర్తిగ ఘనీభవించిన స్థాయి అగుట వలన అనేక జీవ ధాతు సమ్మేళనము అధికముగ ఇక్కడనే ఉండుట వలన ప్రతి జన్మలో జన్మతో తనలోని ఎలక్ట్రిక్ సామర్ధ్యమును పెంచుకొని జన్మకు వచ్చి తనకు అవసరమైన ధాతువులను సమకూర్చుకొనుట, తద్వారా తన సొంత ఆవరణ ప్రక్షాళన, అస్థిత్వ చలన సామర్ధ్య పెంపూ జరుగుచున్నది. దీని కొరకే స్థూల జన్మ పరంపర. అస్థిత్వ చలన సామర్ధ్య పెంపూ కొరకే ఆహార అవసరము.

మిగతా . . . . రాబోవు సంచికలో

# విశ్వాసమే అర్హత

శ్రీశైల క్షేత్రంలో శివుడు జోతిర్లింగంగా వెలిశాడు. ఆ క్షేత్రం చాల ఆధ్యాత్మిక విలువలు కలిగినటువంటిది. పూర్వకాలములో శ్రీశైలము వెళ్ళి అక్కడ ఉన్న శివుని దర్శించుట చాల వ్యయ ప్రయాసలతో కూడిన పని. శ్రీశైలము లోని ప్రధానగుడికి 8 కిలోమీటర్ల దూరములో సముద్ర మట్టమునకు 2830 అ॥ఎత్తులో "శిఖరము" అనే పవిత్ర స్థానము కలదు. శ్రీశైలం కొండలలో ఇది అతి ఎత్తైన స్థలము. ఇక్కడ శిఖరేశ్వర స్వామి దేవాలయము కలదు. ఇక్కడ ఉన్న స్వామిని వీర శంకర స్వామి అని అంటారు. అది ఎత్తైన కొండపైన ఉన్నది. రెడ్డి రాజులు 1398 లో దేవాలయం వెళ్ళుటకు మెట్లు కట్టించారు. శ్రీశైలం వరకు వెళ్ళలేని వారు పూర్వకాలములో శిఖరేశ్వర స్వామి దేవాలయ మెట్ల వద్ద గల నందీశ్వరుని కొమ్ముల మధ్యనుండి శిఖరమును చూచిన వారికి పునర్జన్మ ఉండదు "శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే" అని స్కంద పురాణంలొ ఉన్నది. అందువలన చాలామంది ఇక్కడి నుండి శిఖరం చూడటం జరుగుచున్నది.

ఒక సారి పార్వతీదేవి శివుని ప్రశ్నించినది. స్వామీ శ్రీశైల శిఖరం చూచిన వారందరికి మోక్షం ఇస్తారా? చాలా మంది రోజూ శిఖరం చూస్తున్నారు. వీరందరికి జన్మరాహిత్యం వస్తే ఈ విశ్వ పరిణామ క్రమం చివరి ఘట్టమునకు చేరినట్లే గదా! అని అన్నది. అప్పుడు శివుడు పార్వతితో ఇలా అన్నాడు. ఆ చూచిన వారిలో చాలా మంది అనర్హులే. వారందరికీ ఆ స్థితి రాదు అని అన్నాడు. అప్పుడు పార్వతి అన్నది మరి ఆ శాసనం నిర్వీర్యం అయినట్లేనా అని. దాని విలువ నీకు చూపిస్తాను పద అని పార్వతిని తీసుకొని శిఖరం వద్దకు వచ్చారు.

పార్వతీ పరమేశ్వరులు వృద్ధ దంపతుల వేషధారులై ఆ నందీశ్వరుని విగ్రహం దగ్గరలో నందీశ్వరుని నుండి శిఖరము చూచి వచ్చు దారిలో ఒక బురద మడుగును కల్పించి అందు ఆ వృద్ధుడు మునిగి పోవుచున్న దృశ్యము ఏర్పాటు చేశారు. పార్వతీదేవి వృద్ధనారి రూపములో నందీశ్వరుని నుండి అక్కడకు వచ్చు భక్తులనుద్దేశించి "అయ్యా మావారు ఈ ఊబిలో చిక్కుకొని ఉన్నారు. వీరిని



బయటకు లాగి పుణ్యం కట్టుకోండి అని విలపిస్తున్నది. ఆ విషాద దృశ్యమునకు చలించినవారు వీరి వద్దకు రాగానే సహాయము చేయాలి అనుకొని వచ్చేవారికి మీలో పాపరహితులయిన వారి నుండి మాత్రమే మావారు సహాయమును స్వీకరించగలరు, అందువలన అట్టివారు ముందుకు రావలసినది అని పార్వతి చెప్పింది. ఆ మాట వినగానే సహాయము చేయ వచ్చినవారు మేము అంతటి వారము కాదమ్మా అని చెప్పి వెనుదిరిగి పోవుచున్నారు.

ఇంతలో ఒక స్త్రీ అక్కడకు వచ్చి నేను వారిని బయటకు లాగు ప్రయత్నము చేసెదను అని నిర్భయముగ ముందుకు వచ్చినది. అప్పుడు పార్వతీ దేవి 'ఆగు' అని మొదటగా నీవు నీ గురించి ప్రకటించి ప్రయత్నము చేయవలసినది అని అడిగినది. అప్పుడు ఆమె తను ఒక వేశ్యను, ఎవరూ మోయలేనంత పాపము మూట కట్టుకున్న మాట నిజము. కానీ నేను ఇప్పుడు నందీశ్వరుని ద్వారా శ్రీశైల శిఖరమును దర్శించితిని. నాపాపములు అన్నీ నశించి పోయి నేను ఇప్పుడు పవిత్రురాలిని అయి మోక్షార్హత పొందితిని. అందువలన నేను ఈ ప్రయత్నము చేయుటకు అర్హురాలిని అయితిని అని చెప్పి ఆ వృద్ధుని ఊబి నుండి బయటకు లాగినది.

అప్పుడు శివుడు ఆమెకు ప్రత్యక్షమై మోక్షమిచ్చి, పార్వతితో విశ్వాసము ఉన్నవారికే ఫలితము పొందే అర్హత ఉంటుంది, విశ్వాసహీనులకు దైవీయ సిద్ధాంతములు పనిచేయవు అని చెప్పెను.

యం.టి.ఎ. గారు కూడా తన నూతన నిర్మాణ సూత్రముల గురించి వాటి విలువల గురించి చెబుతూ పదేపదే విశ్వాసము ఉన్నవారు ఉపశమనమును పొందగలరు, ఆ ఉపశమనము ఇతరులకు విశ్వాసము కలుగ జేస్తుంది అని చెప్పుచున్నారు. తను ఈ విశ్వమును నడుపుచున్న ఉన్నత స్థానమున ఉండి విశ్వాంతర్గత జీవులకు తన పరిపాలకుల ద్వారా పరిపాలనను అందించుచూ విశ్వపరిణామ క్రమమును నడుపు చున్నాను. నన్ను సృష్టి చేసిన వాని వద్ద నేను శిష్యునిగా ఉండి నా వద్ద శిష్యులుగ నున్న ఈ ఫ్రండ్స్ సొసైటీ సభ్యులకు వారి

ఉన్నతి కొరకు నా పైన గల దివ్యపురుషుని నుండి నూతన నిర్మాణ సూత్రములను గ్రహించి ఈ సొసైటీ సభ్యులకు అందించుచున్నాను. ఈ నిర్మాణ సూత్రములు మిమ్ములను మీ ఊర్ధ్వబిందు స్థాయికి చేర్చును. ఈ విషయములు దివ్యపురుషుని నుండి వచ్చినవి అని చెప్పుచున్నారు. మన యోగము చేసుకొను సాధకులకు యం.టి.ఎ. గారు చెప్పిన వాక్యముల మీద విశ్వాసము ఉన్న, ఆ విశ్వాసముతో ఈ సొసైటీ ద్వారా మనకు వచ్చిన మాస్టరుగారి నామములను (నూతన నిర్మాణ సూత్రములను) అనుష్టానము చేసిన ఖచ్చితముగ మన యోగ లక్ష్యము అయిన ప్యూర్ మెర్రీలైఫ్ ను పొందగలము. ఈ నూతన నిర్మాణ సూత్రములు దివ్యములు, దైవీయములు అయి శక్తివంతములు అని సాధకులు నమ్మిన వానిని సాధనచేయు శక్తి సామర్ధ్యములు, అర్హత వాటి ద్వారానే మనకు లభ్యమగును.

విశ్వాసములో ఉండే శక్తి ఎలాంటిదో ఒక స్వానుభవమును మీకు వివరించెదను.

**1996**లో మా గురుదేవులు శ్రీ జె.కె.యం.గారు కొన్నిరోజులు హయ్యర్ లెవెల్ కాన్షస్‌లో ఉండి పోవుట జరిగినది. వారికి ఆ రోజులలో, రోజులో కొద్ది కాలము స్థూల ప్రజ్ఞ పనిచేసెడిది. హయ్యర్ కాన్షస్‌లో ఉన్నప్పుడు మన యోగ పరమైన ఆధ్యాత్మిక విషయములు తెలిపెడివారు. స్థూల ప్రజ్ఞలో ఉన్నప్పుడు అస్వభావికత, చిత్తభ్రమ ఉండి వారిని స్థూలముగా భరించుట కష్టసాధ్యము కాకుండెను. వారికి ఇంజక్షన్ ద్వారా మత్తు ఇచ్చుటకు ప్రయత్నించిన వారు అడ్డుకొనిరి. ఆ సమయములో వారి అల్లుడుగారు డాక్టరును సంప్రదించి మత్తును కలిగించు ఔషధమును వాడ నిశ్చయించిరి. వారికి తెలియకుండగ ఆహార పదార్ధము ద్వారా ఇవ్వగల ద్రవరూప మందును ఎన్ని తీసుకొని వచ్చిరి. దానిని మొదటి రోజు భోజన సమయములో ప్రత్యేక పాత్రలో చారులో కలిపి గురువుగారి భార్య వడ్డించ ప్రయత్నించినది. అప్పుడు వారి ప్రక్కన నేను కూడా కూర్చొని భోజనము చేయుచున్నాను. వారికి ఆ చారు వడ్డించబోవు చుండగా నారాయణమూర్తికి వేసి నాకు వెయ్యి అని అనిరి. ఆమె సంశయించుచుండగా



నేను ముందు నాకు వేసి ఆతరువాత వారికి వెయ్యండి అని చెప్పి వేయించుకున్నాను. ఆ పదార్ధమును నేను భుజించేటప్పుడు “ఆ పదార్ధము నాకు, ఆ పదార్ధము ద్వారా వచ్చు మత్తు వారికి చెందాలి” అని భావన (సంకల్పము) చేసుకున్నాను. నేను కోరుకున్న విధముగనే వారికి కాపలా ఉండగల స్థాయిలో నేను, వారికి అవసరమయిన మత్తు స్థితిలో వారు ఉండుట జరిగినది. మరుసటిరోజు వారు భోజనానంతరము తమలపాకులు నూరి పెట్టమని నన్నడిగిరి. అందులకు తమలపాకులను సిద్ధము చేసినాము. తమలపాకులు నూరునప్పుడు ఆ తమలపాకులకు ఆ మత్తు పదార్ధమును వారికి తెలియకుండగ పూత లాగా పూసి, వారి ముందు, ఒక కల్వములో నూరి వారకి ఉండగా నేను ఇచ్చితిని. అప్పుడు వారు ఇందులో సగము నీవు తిను, నాకు మిగిలినది ఇవ్వు అనిరి. మరల అదే విధముగ సంకల్పము చేసుకొని, సగము నేను తీసుకొని మిగిలినది వారికిచ్చుట జరిగినది. వారు మత్తుగ నిద్రించిరి, నేను నిద్ర పోకుండా వారిని గమనించుట జరిగినది. ఇది శ్రద్ధతో చేసుకున్న సంకల్పమునకు గల విలువ. ఈ విధముగ పనిచేయుట అనేది మాస్టరుగారి యోగము వలన పొందిన సంకల్ప సిద్ధి. మనము విశ్వాసముతో యోగము చేయుట, మన పని, దాని ఫలితమును అవసరమైనప్పుడు మనము పొందునట్లు చేయుట మాస్టరుగారి పని.

ఒక నమ్మికకు గల శక్తి ఎలాంటిదో చెప్పుటయే లక్ష్యముగ పై విషయములు చెప్పబడినవి. అంత మాత్రమున మూఢ విశ్వాసమే ముఖ్యముగాని సాధన అవసరముకాదు అని చెప్పుట లక్ష్యముకాదు.

స్థూల దృష్టి తో స్థూలముగ నున్న ఒక శిఖరమును చూచినంత మాత్రముననే మోక్ష ప్రాప్తి లభించినచొ అది శారీరక కష్ట సాధ్యమే కదా. ఇక్కడ ఉండవలసినది జ్ఞానులు చెప్పిన మాట మీద విశ్వాసమే.

కానీ మనము దీనిని సూక్ష్మ దృష్టితో చూచిన ఏమి అర్ధమగునో గమనించుదము.

“శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే”

“శ్రీశైలశిఖరం దృష్ట్వా” అనుట శ్రీచక్ర వివరణ మాత్రమే. శ్రీచక్రమును

మనము గమనించిన అందు స్థూల ఆవరణ నుండి మహా సూక్ష్మము వరకు 10 ఆవరణలతో కూడిన ఎదుగువలసిన స్థితుల అవస్థలు కలవు. అందు 5 అధోముఖ త్రిభుజములు (5 హారిజాంటల్ లెవెల్స్ నుండి రూపములు ఏర్పడు స్థితులు), 4 ఊర్ధ్వముఖ త్రిభుజములు (అరూప స్థితుల నుండి సూక్ష్మాతి సూక్ష్మ స్థితులకు వెళ్ళు మార్గములు) మరియు ఒక "మూలగుహ్య త్రిభుజము" కలవు. ఇది శ్రీశైలము. అనగా ఇది సంకల్ప జ్ఞాన ఆరోహణములు. ఈ జ్ఞాన ఆరోహణములలో చిట్టచివరి "మూలగుహ్య త్రిభుజ" అంతరము లింగ రహిత స్థితి. ఈలింగ రహిత స్థితియే శ్రీశైల శిఖరము. ఇది బిందు స్థితి. ఈ శిఖరమును చూచినవారికి "పునర్జన్మ నవిద్యతే". జన్మ పరంపర ఉండదు. ఇది జ్ఞాన మార్గ వివరణ. శ్రీశైల క్షేత్రమున ఉండి తపమాచరించినవారికి ఇది సాధ్యమే.

మన యోగములో ఈ క్రింది నామము ఒక టెంపరరీ ఎడ్జస్ట్‌మెంట్ గా ఇవ్వబడినది.

To feat involve faith, spiritual progress, involve eternal stored physia lengths in propagate, prolong continued activity in source.

ఒక యోగ సాధకుడు తను అనుకున్న పనిజరుగ వలెనన్న వేటి వేటి ప్రమేయము ఉండునో ఈ నామములో చెప్పబడినది.

1. faith , విశ్వాసము, నమ్మకము, ఉండవలయును

2. spiritual progress దైవీయ, అశరీర, తన స్థూలము కాని హయ్యర్ యొక్క అభివృద్ధి లేక ప్యూరిటీ ఉండవలయును.

3. involve eternal stored physia lengths in propagate తనలో నిగూఢముగ నిల్వ యున్న నాశరహిత స్వాభావికతను పుంఖాను పుంఖములుగ వ్యాపింపచేయు సామర్ధ్యము ప్రేరేపింపవలయును.

4. prolong continued activity in source తన సోర్స్ నందు నిరంతర కార్యశీలతను పొడిగించుచూ ఉండవలయును.

పైన చెప్పిన నాలుగు విషయములను ఒక సాధకుడు తన సాధన ద్వారా



పొందినచో తను సంకల్పించిన విషయము కార్యరూపము దాల్చును.

మనము చెప్పుకున్న కథలో ఒక్క విశ్వాసము ఉన్నంత మాత్రమున సంకల్ప సిద్ధి వచ్చును అని ఉన్నది, కానీ మనము చెప్పుకున్న ఆవిడ ఈ జన్మలో వేశ్య వృతిని తన జన్మ రీత్యా పొందినది. కానీ ఆమె జన్మాంతరములో తను నిర్వహించిన జప తపములు ఆమె సంకల్పమునకు బలము నిచ్చి ఉండును. ఆమె వేశ్యఅయినను నిరంతరము తను చేయుచున్న వృత్తి యందు అయిష్టత ఉండి భగవంతును మీద పూర్తి విశ్వాసమును పొంది ఉండుట వలననే ఆమె తీర్థయాత్రలకు రాగలిగినది. మాస్టరుగారు చెప్పిన చాల లక్షణములు ఆమెలో ఉండి ఉండవచ్చును.

ఉపవాస దీక్ష, అయ్యప్ప దీక్ష మెదలగు వాటి వలన చాల మంది ఇష్టఫల సిద్ధిని పొందుట జరుగుచున్నది అనిన ఆ నియమ కాలములో ఒక ఉపాసనా దేవత మీద లక్ష్యముతో, విశ్వాసముతో ఆచరణలో ఉండుట వలన ఫలితమును పొందుట జరుగఋచున్నది. ఆ ఫలితము మాస్టరుగారు చెప్పి విషయముల వలననే జరిగినను, ఆ ఉపాసనా దేవత వలన జరిగినదిగా భావించుట వలన ఆ దేవత ప్రాబల్యమును పొందుచున్నది, కానీ నిజమునకు అది స్వప్రయత్న సాధనయే అని వారు తెలుసుకొనలేకున్నారు.

మిగతా యోగములలో చెప్పబడిన ఫలితములు వాటిని ఆచరించువారు పొందిన పొందవచ్చును, పొందక పోవచ్చును, కానీ మన యోగములో ఇవ్వబడిన నూతన నిర్మాణ సూత్రములు అవసరమైనప్పుడు పననిచేయుట, యోగ సాధకులు పొందుట నిజము, నిశ్చయము. ఇక్కడ 'అవసరమైనప్పుడు' అనేది నిర్ణయించుట మనము కాదు, మన మాస్టరుగారు మాత్రమే. ఇది చాలా సూక్ష్మ విషయము. అర్థమగుట కష్టము.

# గ్రంథ పరిచయము

## మాస్టరుగారి డైరీలు - 5వ భాగము

రెండవ ముద్రణ : ఆగస్ట్ 2013

(2013 ఆగస్ట్ లో 3,4,5 భాగములు రెండవసారి ముద్రించుట జరిగినది). ఈ 5వ భాగము నందు మాస్టరుగారి డైరీలు వాల్యూమ్స్ 15,16,17 లు అనువదించి ముద్రించబడినవి.

పేజీ నెం॥3: వాల్యూమ్ 15 తొ మొదలు. మార్స్ ఎక్లిప్స్ ఫుల్ మూన్ కోర్సులు డైరీ 4 తర్వాత 341 నుండి 440 వరకు కంటిన్యూ చేయబడినవి.

డార్క్ రెగ్యులేషన్ ఈ డైరీలో కూడా మనము గమనించవచ్చును.

పేజీ 16 లో - జనరల్ కాల్ గురించిన సూచనలు ఇవ్వబడినవి. మార్స్, బుధ కదలించబడుతన్నాయి కనుక సాధకులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి అని ఉన్నది, అందువలన మనము వాటిని చేసేటప్పుడు మనం కూడా ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలి. ఆరోగ్యం కొరకు ప్రత్యేక నామములు చేసుకోవాలి.

పేజీ 19లో సూచన- ఇంతవరకు 6 గ్రహాల లీడింగ్ కారణంగా భూమికి ఒక ప్రక్క వత్తిడులు ఒకే సారి రావటం వలన వివిధ భూభాగములలో ప్రత్యేకంగా సముద్రతీర ప్రాంత భాగములలో భూకంపాలు, తుపానులు మొదలయినవి రావచ్చును అనియు, క్రొత్త భూభాగములు బయట పడటం, అగ్ని పర్వతాలు పైకి లేవటం మొదలగునవి జరుగును అని ఉన్నది.

బుధారెగ్యులేషన్స్ మొదలయినప్పటినుండి శరీరం వణికి పోతూ ఉంటుందని, మూడురోజులపాటు దృష్టి కూడా మందగిస్తుందని, జ్ఞాపకశక్తి పనిచేయదని, శరీరం ఏపని చేయలేక పోతుందని చెప్పబడినది.

మార్స్ రెగ్యులేషన్స్ కు సంబంధించి కొన్ని రెగ్యులేట్ కావలసి ఉన్నదని అవి బుధ రెగ్యులేషన్ జరిగేటప్పుడు జరుగుటకు వీలు కలుగుతుందని చెప్పబడినది.



మాస్టరుగారి రెగ్యులేషన్స్ చేసేటపుడు చాలా జాగ్రత్తగా సాధకులకు సూచనలు ఇచ్చారు. మనము కూడా మన ఫిజికల్ గైడ్ ఇచ్చే సూచనలను జాగరూకతతో గమనించి ఆచరణలో పెట్టాలి.

పేజీ 20 - బుధా రెగ్యులేఫన్ మొదలు.

1 నుండి 15 నామముల తరువాత యం.టి.ఎ. గారి సూచనలు ఇవ్వబడినవి.

మొట్టమొదట ప్రతి నామాన్ని ప్రాక్టీసుకోసం ఇచ్చి, 5 నిముషాలపాటు నిల్చుని సిస్టములో శక్తి ప్రవాహాన్ని గమనించమని చెప్పారు.

లోపలి ఊపు ఎక్కువగా ఉన్నట్లు అనిపించి, తట్టుకోలేని స్థితి ఏర్పడినట్లయితే అలాంటివారిని కోర్సు నుండి సస్పెండు చేసి వాళ్లను రోజూ రెండు పూటలా మాస్టరుగారి నామం చెయ్యమని చెప్పారు.

సెలక్టు అయిన మిగతావాళ్లకు తదుపరి నామాలు ప్రతి నామం ఒక నిముషము ప్రాక్టీసు 5 నిముషాలు రెస్టు చొప్పున చేయడానికి ఇచ్చారు.

స్వయం: డార్కు రెగ్యులేషను.

పేజీ 42లో - స్వయం డార్క్ రెగ్యులేసన్

సూచన: అన్ని జబ్బులకు ఇది నివారణగా పని చేస్తుంది గనుక ఇక మీదట రోజూ డార్క్ రెగ్యులేషను చేయాలి.

పేజీ 49లో - స్వయం: డార్క్ రెగ్యులేషను.

వాల్యూమ్ 16:

పేజీ 77- స్వయం: డార్క్ రెగ్యులేషను.

ముగ్గురం హాజరు- వర్కింగ్ ఫ్రీగా ఉంది. నడుము భాగంలో కుడివైపు నుండి ఎడమవైపుకు గుండ్రంగా చలనాలు. ఆ తరువాత చేతులలో, తల భాగంలో, ఆ చలనాలు చల్లబడి, చాలా హాయిగా ఉండి, ఉల్లాసంగా ఉంది. సిస్టములో బుధ వర్కింగు జరగడాన్ని గమనించడం ఇదే మొదటిసారి.

10-55 - నేను హాజరు- పైనుండి క్రిందికి ప్రసారాలు. మధ్యలో రింగులు

రింగులుగా తిరగడం అనుభూతికి వచ్చింది.

మామూలుగా 5ని॥ ప్రా॥ 1ని॥ రెస్ట్ ఉంటుంది. కానీ బుధా రెగ్యులేషన్స్‌లో ప్రత్యేకంగా 1ని॥ప్రా॥ 5 ని॥ రెస్ట్ ఇవ్వబడినది. ఇక్కడ రెస్ట్ ఎక్కువ ఇవ్వబడినది. తరఉవాత తరువాత పేజీ 148లో 1ని॥ప్రా॥ 2ని॥ రె॥ ఇవ్వబడినది. దీనిని బట్టి బుధా రెగ్యులేషన్స్ లో ప్రాసెసింగ్ టైమ్ కంటే రెస్ట్ టైమ్ ఎక్కువ అవసరము అని అర్థమగుచున్నది.

పేజీ 190: గురు రెగ్యులేషన్స్. గురు రెగ్యులేషన్స్ తీసుకొనే ముందు అందరూ స్నానంచేయాలి ప్రాక్టీసుకు ముందు ఏదయినా తేలికగా తినాలి.

పేజీ 215: మస్టరుగారు రెగ్యులేషన్స్ చేసేటప్పుడు తన సిస్టమ్ లొ జరుగుతున్న కొన్న విషయాలను ఇక్కడ వ్రాసినారు.

సివి- టచ్ (అందుకున్న స్పీడు) 17,000.

వృత్తంలో 6 గురు గ్రేడులు ఉన్నాయి. వాటిలో మూడు డెవలప్ అయ్యాయి. నా సిస్టములోని జీవితాన్ని నడిపే కార్యక్రమాన్ని గురువు, రాహువు, కేతువు, కుజుడు తీసుకున్నాయి. నా సిస్టము యొక్క పైపార నాశనం కాని విధంగా కుజుని రక్షణలో ఉంది. చైత్రమాసం చివరిలోపు నా శరీరం గాలిలాగా తేలిక అవుతుంది. బయటికి అటూ ఇటూ తిరగడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. దీనిని బలహీన స్థితిగానే తీసుకోవాలి.

ఈ డైరీలో గమనించ దగ్గవి. దార్క్ రెగ్యులేషన్ ప్రతి సాధకుడు చేయాలి. అలాగే రెగ్యులేషన్స్ చేసేటప్పుడు ఫిజికల్ గైడ్ సూచనలను పాటించాలి. తిరస్కరిస్తే చాల ఇబ్బందులకు గురికావలసి వుటుంది.

ఈ విధంగా ఎన్నో విషయాలు ఈ 5వ భాగములో కలవు. సాధకులు వీటిని గమనించి తమ సాధనను ఏవిధంగా చేసుకోవాలో తెలుసుకొనవచ్చును.

|]Ÿ# ján ¿§Á n ¿Øs E n# ãk«Ôás eTXøÁ



# ప్రత్యేక సాధన దినములు

## పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో మన యోగసాధనకు పాటించు ప్రత్యేక సాధన దినములు

సూర్యోదయం సమయములో ఉన్న తిధులను ఆరోజు తిధిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిధి, వార, నక్షత్ర, రాశి లకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

| | | |
|---|---|---|
| 03-11-2013 | ఆదివారం | అమావాశ్య - న్యూ మూన్ కోర్స్ |
| 11-11-2013 | సోమవారం | ధనిష్ట నక్షత్రం |
| 17-11-2013 | ఆదివారం | పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్ |
| 18-11-2013 | సోమవారం | కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్ |
| 2-12-2013 | సోమవారం | మాస్టర్ యం.బి.యస్. గారి బర్త్ డే కాన్ఫరెన్స్ |
| 8-12-2013 | ఆదివారం | ధనిష్ఠ నక్షత్రం |
| 15-12-2013 | ఆదివారం | కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్ |
| 17-12-2013 | మంగళవారం | పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్ |
| 21-12-2013 | శనివారం | సోలిస్‌టైస్ డే(అతి తక్కువ పగలు గల రోజు) |
| 29,30,31 | ఆది,సోమ,మంగళ వారములు | డిసెంబర్ 2013 కాల్ కాన్ఫరెన్స్ |
| 07-01-2014 | శుక్రవారం | కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్ |
| 08-1-2014 | శనివారం | అమావాశ్య - న్యూ మూన్ కోర్స్ |
| 23-1-2014 | ఆదివారం | పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్ |
| 27-1-2014 | గురువారం | ధనిష్ట నక్షత్రం |